డబ్ల్యూటీసీలో రికార్డు నమోదు చేసిన రవీంద్ర జడేజా



# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ | పేజీలు : 8 | సంపుటి : 13 - సంచిక 174 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | మంగళవారం 05- 11 - 2024 | వెల–2





## ఒలింపిక్స్ లో స్వర్ణం గెలిస్తే 7 కోట్లు ఇస్తాం..

-మిగతా2లో

**ఏపీ కొత్త క్రీడా విధానంపై చంద్రబాబు సమీక్ష**

**క్రీడా పోటీల్లో పతకాలు గెలిచేవారికి భారీగా ప్రోత్సాహకాలు**

**క్రీడా ప్రోత్సాహకాలు అందించడంలో దేశంలోనే నెంబర్ వన్ కానున్న ఏపీ**

అమరావతి పల్లె వెలుగు న్యూస్

క్రీడా పోటీల్లో పతకాలు సాధించే వారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడల పట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇవాళ ఆయన రాష్ట్ర నూతన క్రీడా పాలసీపై అధికారులతో చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్స్, నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో పతకాలు పొందిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా రాష్ట్రం ముందుండగా.....ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహలు ఇచ్చే రాష్ట్రంగా ఏపీ అవతరించనుంది.

ఒలింపిక్స్ లో బంగారు పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా... ఇకపై రూ.7 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా.....ఇకపై రూ.5 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ. 30 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు.

అంతేకాదు, ఒలింపిక్స్ లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సీఎం సూచించారు. అదే విధంగా ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించిన వారికి రూ.2 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సూచించారు. ఏషియన్స్ గేమ్స్ లో పాల్గొన్న వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని పేర్కొన్నారు.



## నేను హోం మంత్రిని అయి ఉంటే!

### హాట్ టాపిక్‌గా పవన్ కామెంట్స్

**సొంత నియోజకవర్గంలో పవన్ పర్యటన**

**పిఠాపురం సభకు హాజరు**

**పోలీసులు మీనమేషాలు లెక్కిస్తున్నారంటూ ఆగ్రహం**

**బాధ్యతగా వ్యవహరించాలని హోంమంత్రి అనితకు సూచన**

**పరిస్థితి చేయి దాటితే తాను హోంశాఖను తీసుకుంటానని వ్యాఖ్యలు**

పిఠాపురం పల్లె వెలుగు న్యూస్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ సొంత నియోజకవర్గం పిఠాపురంలో పర్యటించారు. పిఠాపురంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్... రాష్ట్రంలోని పోలీసులపై నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వ పాలనలో గరుడ్ అనే ఎస్పీ తనపై జులుం ప్రదర్శించాడని వెల్లడించారు. ప్రజలకు అభివాదం చేస్తుంటే, కూర్చోమంటూ తనను భయపెట్టే ప్రయత్నం చేశాడని వివరించారు.

"నన్ను కూర్చోమని భయపెడతారు సరే.. మరి ఒక రేపిస్టును మీరు ఎందుకు వదిలేస్తారు? ఒక ముఖ్యమంత్రిని చంపేస్తామని చెప్పినవాడ్ని ఎందుకు వదిలేస్తారు మీరు? మాకు ఈ అన్యాయం జరుగుతోంది అని సోషల్ మీడియాలో పెడితే, అన్యాయానికి కారకులైన వారిని మీరు వదిలేస్తారు! గత ప్రభుత్వ పాలన తాలూకు ఫలితాలు ఇవన్నీ. అప్పులు ఎలా వారసత్వంగా వస్తాయో, వీరు చేసిన నేరాలు కూడా అలాగే వారసత్వంగా వచ్చాయి. వీళ్లు చేసిన అలసత్వం కూడా వారసత్వంగా వచ్చింది.

అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి చెబుతున్నాను... లా అండ్ ఆర్డర్ బలంగా అమలు చేయండి అని చెబుతుంటే, పోలీసు ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదు. ఇదివరకేమో శాంతిభద్రతలు మొత్తం నియంత్రణలో లేకుండా చేసేశారు, ఇప్పుడేమో ధర్మబద్ధంగా శాంతిభద్రతలు అమలు చేయమంటుంటే ఆలోచిస్తున్నారు... ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో అర్థం కావడంలేదు. క్రిమినల్ కు కులం ఉండదు, క్రిమినల్ కు మతం ఉండదు... పోలీసు అధికారులకు ఎన్ని సార్లు చెప్పాలి? ఒకడ్ని అరెస్ట్ చేయాలంటే కులం సమస్య వస్తుందంటారు...

-మిగతా2లో

## ఉత్తరాఖండ్ లో ఘోర ప్రమాదం..

**బస్సు లోయలో పడడంతో 36 మంది దుర్మరణం**




- సోమవారం ఉదయం మార్చులా వద్ద యాక్సిడెంట్
- ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు
- రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది

6లో

## డిసెంబరు చివరినాటికి అమరావతి పనులకు టెండర్లు

- రూ.38 వేల కోట్లతో అమరావతి పనులకు టెండర్లు
- చీఫ్ ఇంజినీర్ల కమిటీ నివేదిక ఆధారంగా కార్యాచరణ
- ఐదు బెస్ట్ సిటీల్లో ఒకటిగా అమరావతిని నిర్మిస్తామన్న నారాయణ

అమరావతి పల్లె వెలుగు న్యూస్

రాష్ట్ర రాజధాని అమరావతి నగరంలో వివిధ అభివృద్ధి పనుల కోసం టెండర్లు పిలుస్తున్నామని ఏపీ పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. అసెంబ్లీ భవనాలు, రోడ్లు, అధికారుల భవనాలు, హైకోర్టు భవనాలు, జడ్జిలు, మంత్రుల బంగ్లాలకు సంబంధించి రూ.38 వేల కోట్లతో టెండర్లకు సంబంధించిన కార్యాచరణ మొదలైందని తెలిపారు.



-మిగతా2లో

## తిరుమలకు జగన్ స్టిక్కర్‌తో మాజీ మంత్రి అంబటి రాంబాబు...

తిరుమల పల్లె వెలుగు న్యూస్

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఈరోజు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అయితే, ఆయన మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఫొటో ఉన్న స్టిక్కర్‌తో తిరుమలకు వెళ్లారు. రాజకీయ పార్టీల జెండాలు, చిహ్నాలు, స్టిక్కర్లతో స్వామివారి దర్శనానికి రావడం టీటీడీ నిబంధనలకు విరుద్ధం. అయినా అంబటి తన షర్ట్‌పై జగన్ ఫొటో ఉన్న స్టిక్కర్‌తో రావడం అనేది ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది.




## కోడెల విగ్రహంపై మంత్రి గొట్టిపాటి కీలక వ్యాఖ్యలు

అమరావతి, నవంబర్ 04 పల్లె వెలుగు న్యూస్ :

తెలుగుదేశం పార్టీలో ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుకి ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీతో దశాబ్దాలుగా అనుబంధం ఉన్న ఆయనకు గౌరవ మర్యాదల్లో ఎక్కడా భంగం వాటిల్లదని ఆయన పేర్కొన్నారు. ఆయితే కోడెల విగ్రహాన్ని దొంగచాటుగా అర్థరాత్రుళ్లు పెట్టాల్సిన అవసరం లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. కోడెల విగ్రహాన్ని అన్ని అనుమతులతో త్వరలోనే గౌరవప్రదంగా ప్రతిష్టిద్దామన్నారు. కానీ కొన్ని శక్తులు సమస్యలు సృష్టించేందుకు యత్నం చేస్తే మాత్రం సహించేది లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హెచ్చరించారు. నరసరావుపేటలోని ప్రభుత్వాసుపత్రిలో కోడెల శివప్రసాదరావు విగ్రహాన్ని ఇటీవల ఆయను అభిమానులు ఏర్పాటు చేశారు. అయితే అనుమతి లేదంటూ మున్సిపల్ ఉన్నతాధికారులు ఆ విగ్రహాన్ని తొలగించారు.



## విజయమ్మ పేరుతో ఫేక్ లెటర్?



గతంలో వైఎస్ విజయమ్మ కారుకు ప్రమాదం జరగగా.. అదంతా జగన్ పనే అంటూ ఇటీవల సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు వైరల్ అయ్యాయి. అయితే దీనిపై వైఎస్ విజయమ్మ స్పందించారు. ఎప్పుడో జరిగిన తన కారు ప్రమాదాన్ని ఇప్పుడు జరిగినట్లుగా ప్రచారం చేయడంపై తీవ్రంగా మండిపడ్డారు. అంతేకాకుండా తన కుమారుడు జగనే ఆ పని చేయించినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తనను అడ్డుపెట్టుకుని నీచ, నికృష్ట రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఈ మేరకు ఓ లెటర్ రిలీజ్ చేశారు.

### విజయమ్మ పేరుతో వైసీపీ వాళ్లే ఫేక్ లెటర్

ఈ లెటర్‌పై టీడీపీ స్పందించింది. వైఎస్ విజయమ్మ పేరుతో వైసీపీ వాళ్లే ఫేక్ లెటర్ రిలీజ్ చేశారని టీడీపీ ఆరోపణ చేసింది. విజయమ్మ సంతకం కూడా వైసీపీ వాళ్లే పెట్టి విడుదల చేశారని టీడీపీ పేర్కొంది. కొద్ది రోజుల క్రితం షర్మిల రిలీజ్ చేసిన లేఖలో విజయమ్మ సంతకానికి.. ఇప్పుడు విడుదలైన లేఖలో సంతకానికి ఏ మాత్రం పొంతన లేదని విమర్శించింది.

### లేటర్‌లో ఏం తెలిపారంటే?

గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం తనను తీవ్రంగా కలచి వేస్తోందన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో లేనిపోని అసత్య కథనాలు ప్రచారం చేయడం చూస్తుంటే తనకు తీవ్ర మానసిక వేదన కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తనను అడ్డం పెట్టుకుని నీచ, నికృష్ట రాజకీయాలు చేస్తున్నారని.. దానిని ఖండించకపోతే ప్రజలు నిజం అని నమ్మే ప్రమాదం ఉందని అన్నారు.

# ఒలింపిక్స్ లో స్వర్ణం గెలిస్తే రూ.7 కోట్లు ఇస్తాం...

వరల్డ్ ఛాంపియన్ షిప్, వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.10 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.5 లక్షలు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.3 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు.

ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.2.50 లక్షలు, రజత పతకం సాధించిన వారికి రూ.2 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.1 లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలంపిక్, ఏషియన్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు.

ఈ సూచనల ప్రకారం మార్పులు చేసి కేబినెట్ లో నూతన పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబరు చివరినాటికి అమరావతి పనులకు టెండర్లు

జులై 24న చీఫ్ ఇంజినీర్లతో టెక్నికల్ కమిటీ ఏర్పాటు చేశామని, రాజధాని పనులకు సంబంధించి చీఫ్ ఇంజినీర్ల కమిటీ అక్టోబరు 29న నివేదిక సమర్పించిందని చెప్పారు. ఇంజినీర్ల కమిటీ నివేదిక ప్రకారం సీఆర్డీఏ ముందుకు వెళుతుందని అన్నారు. ఈ క్రమంలో, డిసెంబరు చివరి నాటికి అమరావతికి సంబంధించి అన్ని టెండర్లు పిలవాలని ఆదేశించామని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని వెల్లడించారు.

కాగా, రాజధాని నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు రూ.15 వేల కోట్ల రుణం ఇస్తుందని అన్నారు. నీరుకొండ, శాఖమూరు, కృష్ణాయపాలెం వద్ద రిజర్వాయర్ల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఉండవల్లి వద్ద 7,350 క్యూసెక్కుల సామర్థ్యంతో కూడిన వాటర్ పంపింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

గత వైసీపీ సర్కారు రాజధాని పేరిట మూడు ముక్కలాట ఆడిందని నారాయణ విమర్శించారు. కానీ, కూటమి ప్రభుత్వం అమరావతిని ప్రపంచంలోని ఐదు అత్యుత్తమ నగరాల్లో ఒకటిగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

# కోడెల విగ్రహంపై మంత్రి గొట్టిపాటి కీలక వ్యాఖ్యలు

ఈ వ్యవహారంపై కోడెల శివప్రసాదరావు కుమారుడు కోడల శివరామ్ ఇప్పటికే స్పందించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి ఆయన తుది శ్వాస విడిచే వరకు పార్టీలో నిబద్ధతతో పని చేశారని కోడెల శివరామ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే పార్టీలో ఎన్నో కీలక పదవులు సైతం నిర్వహించి.. ఎటువంటి మచ్చ లేని మనిషిగా ఆయన ఖ్యాతి పొందారన్నారు. అలాంటి ఆయన విగ్రహాన్ని తొలగించడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. కోడెల విగ్రహం తొలగింపులో అధికారుల అత్యుత్సాహం ఉందని ఆయన మండిపడ్డారు.

నరసరావుపేటలో కోడెల శివప్రసాదరావు విగ్రహం తొలగింపుపై ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఓ చర్చ అయితే వాడి వేడిగా సాగుతుంది. అలాంటి వేళ.. పల్నాడు జిల్లాలోని కోడెల అభిమానులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోడెల విగ్రహం తొలగింపు సందర్భంగా ఆయన అభిమానులు ఇప్పటికే నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పైవిధంగా స్పందించారు. కోడెల వర్ధంత్రి సందర్భంగా ఆయన విగ్రహాన్ని లింగంగుంట్ల ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన విషయం విధితమే.

మరోవైపు ఈ వ్యవహారంపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సైతం స్పందించారు. కోడెల శివప్రసాదరావు విగ్రహం తొలగించడంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నరాసరావుపేటలో ప్రభుత్వాసుపత్రి ఏర్పాటు కోసం గతంలో కోడెల శివప్రసాదరావు చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. అమెరికాలో చదువుకుంటున్న తన స్నేహితుల నుంచి తీసుకొచ్చిన చందాలతో పల్నాడు ప్రాంత ప్రజల కోసం కోడెల శివప్రసాద్ సకల సౌకర్యాలతో పెద్దాసుపత్రి నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు.

తొలుత వైద్యునిగా కోడెల శివప్రసాదరావు సేవలందించే వారు. అయితే తెలుగుదేశం పార్టీని విశ్వ విఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు స్థాపించారు. ఆ క్రమంలో ఆయన పిలుపునందుకుని ఆ పార్టీలో కోడెల శివప్రసాదరావు చేరారు. అనంతరం ఆయన నరసరావుపేట, సత్తెనపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. అలాగే కోటప్పకొండ దేవస్థానం చైర్మన్‌గా, బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా సైతం కోడెల శివప్రసాద్ పని చేశారు. ఆయన ఎక్కడ.. ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చిన ఘనత కోడెల శివప్రసాదరావుదని ఆయన అభిమానులు నేటికి చెప్పుకుంటారు.

# గొడవలకు వెళ్లి నష్టపోవద్దు ఫ్యాక్షన్ జోన్ సీఐ పార్ధసారధి

**మహానంది నవంబరు 4 పల్లె వెలుగు న్యూస్** గ్రామాలలో అందరూ కలసి ఉంటే ఆగ్రామం అభివృద్ధి చెందుతుందని ఫ్యాక్షన్ జోన్ సీఐ పార్ధ సారధి తెలిపారు.సోమవారం రాత్రి మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఏదైనా సమస్య వస్తే గ్రామపెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలన్నారు.లేదంటే సమీపంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి పరిష్కరించుకోవాలని కోరారు.గొడవలకు వెళ్లి నష్టపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ చంద్ర శేఖర్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# నేను హెూంమంత్రిని అయి ఉంటే !

## హాట్ టాపిక్‌గా పవన్ కామెంట్స్

కులం సమస్య ఎందుకు వస్తుంది? మూడేళ్ల ఆడబిడ్డను రేప్ చేస్తే కులాన్ని వెనుకేసుకొస్తారా మీరు? ఏం మాట్లాడుతున్నారు మీరు? మీరు ఐపీఎస్ చదివారు కదా... ఇండియన్ పీనల్ కోడ్ ఏం చెబుతోంది మీకు? క్రిమినల్స్ ను వెనకేసుకురమ్మని భారతీయ శిక్షా స్మృతి చెబుతోందా మీకు? పోలీసు అధికారులు మారాలి... ఇదే మీకు చివరి హెచ్చరిక!

పోలీసు అధికారులకు చెబుతున్నాను, డీజీపీ గారికి కూడా చెబుతున్నాను... ఇంటెలిజెన్స్ అధికారులకు, జిల్లా ఎస్పీలకు చెబుతున్నాను... జిల్లా కలెక్టర్లకు చెబుతున్నాను... అభివృద్ధికి లా అండ్ ఆర్డర్ చాలా కీలకమైనది. హెూంశాఖ మంత్రి అనిత గారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. వైసీపీ వ్యక్తులు ఇష్టం వచ్చినట్టు రౌడీల్లా వ్యవహరిస్తుంటే మీరేం చేస్తున్నారు? ఆడబిడ్డలను అవమానిస్తుంటే మీరు చర్యలు తీసుకోరా? మీరు బాధ్యతగా వ్యవహరించండి... చట్టపరంగా బలంగా వ్యవహరించండి. నేను పంచాయతీరాజ్ శాఖ మంత్రిని... హెూంమంత్రిని కాను. పరిస్థితి చేయిదాటితే నేనే హెూంశాఖను తీసుకుంటాను... నేను హెూంశాఖను తీసుకుంటే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ లా వ్యవహరిస్తాను. డిప్యూటీ సీఎం పదవి పోయినా ఫర్వాలేదు... ప్రజల కోసం పోరాటం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను.ఇళ్లలోకి వచ్చి రేప్ లు చేస్తాం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు... అది భావప్రకటనా స్వేచ్ఛ అని వైసీపీ నేతలు అంటున్నారు. తెగేదాకా లాగకండి... ఈ ప్రభుత్వానికి సహనం ఎంతుంటుందో, ఈ ప్రభుత్వానికి తెగింపు కూడా పదింతలు ఎక్కువ ఉంటుంది. అధికారంలో ఉన్నాం కాబట్టే సంయయనం పాటిస్తున్నాం... చేతకాక కాదు" అని పవన్ స్పష్టం చేశారు.

# భక్తులతో కిటకిటలాడిన మహానంది పుణ్యక్షేత్రం







**మహానంది నవంబర్ 4పల్లె వెలుగు న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు పోటెత్తారు.తెల్లవారుజామున నాలుగు గంటల నుండి దర్శనాలు,పుణ్యస్నానాలు ప్రారంభమయ్యాయి.క్షేత్రానికి వచ్చిన భక్తులు కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించి,ఆలయ పరిసరాల్లో కార్తిక దీపాలు వెలిగించారు.తదనంతరం శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై క్యూలైన్లలో అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరారు.మొదటి సోమవారం కావడంతో ఎక్కువ సంఖ్యలో భక్తులు స్వామి వారికి రుద్రాభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు .కార్తిక సోమవారాన్ని పురస్కరించుకొని స్థానిక అలంకార మండపంలో భక్తులు సామూహిక రుద్రాభిషేకాలు, కేదారేశ్వర స్వామి నోములు నిర్వహించుకున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి,అధికారులు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.దాతల సహకారంతో క్షేత్రంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ



**మహానంది నవంబర్ 2 పల్లె వెలుగు న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి కార్తీక సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ వేదపండితులు,అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం ఆలయ ప్రాకారంలో వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి బి.రాధ రాణి,దేవస్థానం అధికారులు సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అనంత తీరాలకు అపురూప కపోతం

కంభంపాటి సీత అనే సీతగారి గురించి మాట్లాడకుండా శ్రీనివాసరావు గారి గురించి ఎట్లా మాట్లాడలేమో, శ్రీనివాసరావు గురించి మాట్లాడకుండా సీత గురించి కూడా అట్లాగే మాట్లాడలేము. ఈ జంటలో ఒకరి వయసు 84 మరొకరి వయసు 74. ఒకరు బోటనీ లెక్చరర్‌గా ఇంకొకరు జువాలజీ లెక్చరర్‌గా రిటైర్ అయ్యారు. ఇటువంటి రిటైర్ అయిన జంటలు కొన్ని ఇళ్లలో అయినా ఉంటూనే ఉన్నాయి. కానీ మనకు చాలా ఇళ్లలో కనిపించే జంటలకు ఈ జంటకు చాలా తేడా ఉంది. ఏ ఇతర పెద్దవాళ్లని కలిసినా వినిపించే మాటలేవీ వీళ్లు మాట్లాడరు. అసలు మాట్లాడటానికి వీళ్లు దొరకరు కూడా. వర్షాకాలం 4 నెలలు మినహాయిస్తే ఏడాదికి ఎనిమిది నెలలు వాళ్లు పిట్టల్ని వెతుకుతూ ప్రపంచమంతా తిరుగుతుంటారు. వరవరరావు గారు అన్నట్లు వీళ్లు జంట కపోతాలు. ఈ జంటలో ఒక కపోతం నాలుగు రోజుల క్రితం ఎగిరిపోయింది. ఎగిరిపోయిన కపోతం సీత గారు.

ఈ మధ్యలో కొంత మంది రిటైరయిన జంటలు పిల్లలు బాగా సెటిల్ అయి వాళ్లు ఏర్పాటు చేస్తే ఏడాదికి రెండో మూడో ఇలా ప్రయాణాలు చేస్తున్న వాళ్లని చూస్తున్నాం. కానీ వీళ్లు అలా కాదు. గత నలభై ఏళ్లుగా వాళ్లు ఇలా ప్రయాణాలు చేస్తున్నారు. ఆ ప్రయాణాలు తీర్థయాత్రలు కావు. ఆ ప్రయాణాల్లో వాళ్లు ఇప్పుడు కూడా చేసే పనులు చాలామంది 40ల్లో 50ల్లో ఉన్నవాళ్లు కూడా చెయ్యటానికి వెనకాడుతూ ఉంటారు. చెరో ఏడెనిమిది కిలోల బరువున్న కెమెరాలు వేసుకుని బ్యాక్ పాక్‌లో బిస్కట్ పాకెట్లు, మంచినీళ్లు వేసుకుని ఏ మంచు పర్వత సానువుల్లోనో, దట్టమైన కీకారణ్యాల్లోనో పెద్దగా టూరిస్టులు తిరగని ప్రాంతాల్లో గంటల తరబడి ఓపిగ్గా తిరుగుతూ అరుదైన పక్షుల ఫోటోలు తీస్తూ ఉంటారు. కావాలనుకున్న పిట్ట ఫోటో దొరికే దాకా ఒకే స్థలానికి ఎన్నిసార్లైనా వెళ్తూనే ఉంటారు.

ఒక్కసారైనా హిమాలయాలకు, సాహసికులైతే లెహ్ లడక్‌కు, భక్తులైతే వైష్ణోదేవి ఆలయానికి వెళ్లాలని అనుకుంటారు. అలాటి హిమాలయాలకు వాళ్లు కనీసం ముప్పైసార్లు వెళ్లారు. టూరిస్టులు వెళ్లని తోవలకు, ఆక్సిజన్ అందని మంచు కొండల మీదకు వాళ్లు ఎడతెగని ప్రయాణాలు చేసారు. ఒక గంట సేపు మామూలు కొండ ఎక్కటమే చాలామందికి కష్టం అందులోనూ సరైన దారి లేని చోట ట్రెక్కింగ్ అంటే ఇంకా కష్టం. కానీ వీళ్లు సరిగా ఆక్సిజన్ అందని మంచుకొండల్లో కూడా తమ డెబ్బైల్లో ఎనభైల్లో కూడా ఆరేసి, ఎనిమిదేసి గంటలు ట్రెక్కింగ్ చేస్తూ పోతుంటారు. ఎందుకలా అంటే మొదటిసారి వెళ్లివచ్చినప్పుడు అక్కడేదో పోగొట్టుకున్న ఫీలింగ్ వచ్చింది. అప్పటినుంచి అదేంటో తెలియకున్నా దాన్ని వెతుక్కుంటూ పోతున్నాం అంటారు సీత గల గలా నవ్వుతూ.

మంచు కొండల గురించి మాట్లాడుకుంటున్నాం కాబట్టి అక్కడ సీత చేసిన ఒళ్లు గగుర్పొడిచే సాహసాల గురించి చెప్పాలి. ఒక ఉదయం లేచి హిమాలయాల్లో ఆరుగంటల ట్రెక్ చేసి వాళ్లు అనుకున్న ప్రదేశానికి చేరుకోగానే మంచు తుఫాన్ వచ్చింది. వాళ్లను నిలబెట్టి కొట్టిన తుఫాను వెలిసేసరికి చీకటయింది. వెళ్లే దారి కనపడని స్థితి. అప్పుడు వాళ్లకు దూరంగా కొండ కింద ఒక దీపం కనిపించింది. ఆ దీపం గుర్తుగా కొండల మీద నుంచి జారుతూ జారుతూ అక్కడికి చేరుకున్నారట. అది ఒక గొర్రెల కాపరి వేసుకున్న టెంట్. ఆ రాత్రి అక్కడ ఉండి ఉదయం బయలుదేరి తమ బస వైపు నడుస్తుంటే, మంచు తుఫాన్‌లో చిక్కుకుని కనపడకుండా పోయిన వ్యక్తుల శరీరాలను వెతికే బాడీ సెర్చ్ టీమ్‌తో బస యజమాని ఎదురుపడి వీళ్లను చూసి ఆశ్చర్యపోయారట. అప్పుడు వాళ్ల వయసు ఒకరికి 67 ఇంకొకరిది 77. ఇదే ఒక సాహసం అనుకుంటే అంతకు మించిన సాహసం సీతది.

కొండల్లోంచి జారటం వల్ల శరీరానికి తగిలిన దెబ్బలు నుంచి తేరుకోటానికి మిగిలిన ప్రోగ్రాం రద్దు చేసుకుని హెూటల్లో కూర్చుని రికవర్ అవుతుండగా సీతని ఎదురుగా ఉన్న తీర్థన్ నది పిలవటం మొదలు పెట్టింది. సీత 65 ఏళ్ల వయసులో ఈత నేర్చుకున్నారు. నీళ్లు చూస్తే ఈత కొట్టెయ్యాలన్న ఉత్సాహం ఉండేదనుకుంటాను. తీర్థన్ నది ఈదితే ఎలా ఉంటుంది అంటే అక్కడ అందరూ ఆమెను వారించారు. అది మంచు కరిగి ప్రవహించే నది, నీళ్లు అతి చల్లన. నదిలో విపరీతంగా బండరాళ్లు. ఈ రెండు కారణాల వాల్ల స్థానికులు కూడా నది ఈదే సాహసం చెయ్యరు. కానీ ఈవిడ వినకుండా ఇటునుంచి అటు మాత్రమే కాదు అటు నుంచి ఇటు కూడా ఈదారట. ఈ సాహసం గురించి విన్న ఆ ఊరివాళ్లు మాత్రమే కాదు, అక్కడికి వచ్చిన టూరిస్టులు కూడా నదికి రెండు వైపులా నిలబడి ఈ చోద్యం చూశారు. 65 ఏళ్ల వయసులో ఈత నేర్చుకున్న సీత అప్పటి నించి ఈత పోటీలకు వెళ్లటం మాత్రమే కాదు ఇప్పటికీ పాతికో ముప్పయ్యో పథకాలు కూడా గెలుచుకున్నారు. ఒక్కోసారి నాలుగో ఐదో గెలుచుకుని వాటిని మెడలో వేసుకుని చిన్న పిల్లలా సంతోషపడుతుంటారు.

ఇవన్నీ విని వాళ్లను చూస్తే ఈ పనులు చేస్తుంది వీళ్లేనా అనిపించకమానదు. ముఖ్యంగా సీత. మంచి నూలు చీరలు కట్టుకుని మొహం మీద చెరగని చిరునవ్వుతో చాలా హాయిగా, మెత్తగా ఉంటారు. మామూలుగా ట్రావెలర్స్ అని మనం అనుకుని ఊహించుకునే దానికి పూర్తి భిన్నంగా ఉంటారు ఇద్దరూ కూడా.

ఇవన్నీ ఎవరికి తెలియకుండా పోయే ఒక అపాయం తప్పింది సీత ట్రావెలాగ్‌ల వల్ల. వందల్లో ప్రయాణాలు చేసినా అప్పుడప్పుడూ వాటిలో కొన్ని మాత్రం సీత ట్రావెలాగ్‌లా రాసేవారు. వాటిని పుస్తకంగా వెయ్యాలన్న ఆలోచన వచ్చినప్పుడు ఆ పనిలో భాగంగా వాళ్ల పరిచయం అయింది. ఆవిడ రాసిన ట్రావెలాగ్‌లు చదివి, అందులో రాయని అనేక విషయాలు విని నిర్ఘాంతపోయాను. చాలామంది ఊహించటానికి కూడా సాహసించని ఒక కలని వాళ్లు జీవించారు. ఆ ట్రావెలాగ్‌కు విశ్వ విహారం అని వారి చిరకాల కుటుంబ మిత్రులు వరవరరావు పేరుపెట్టారు. కానీ ఆ కథలు చదివితే అది ఉత్త విహారం కాదు స్వైర విహారం అనిపించక మానదు. దానికి వాడుకలో ఉన్న అర్థంలో కాదు. అ వయసులో వాళ్లు చేసిన సాహసాల వల్ల.

దాంతో పాటుగా వాళ్లు తీసిన అరుదైన పక్షుల ఫోటోలతో వేసిన బర్డ్స్ బ్యూటిఫుల్ అనే పుస్తకం ప్రెస్ వర్క్ జరుగుతున్నప్పుడు చూసిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ శ్రీనివాసరెడ్డి కూడా అలాగే నిర్ఘాంతపోయారు. ఇలాంటి ఫోటోలు తీసిన వీళ్లు ఇంతకాలం అజ్ఞాతంగా ఉండిపోయారా అని. ఆయన పూనుకుని అప్లై చేసిస్తే ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫిక్ కౌన్సిల్ గుర్తింపు వచ్చింది. ది రాయల్ ఫోటోగ్రఫీ సొసైటీ గుర్తింపు ఇంకా రావాల్సి ఉంది. ఆరు నెలల కింద 'సంచార సహచరులు' పేరుతో ఆంధ్రజ్యోతి ఆదివారం సంచిక కవర్ మీద ఎక్కారు. కెన్యా, టాంజానియాల మధ్య ప్రతి ఏడు జరిగే లక్షలాది జంతువుల గ్రేట్ మైగ్రేషన్ చూడటం కోసం, ఫోటోలు తియ్యటం కోసం మూడుసార్లు వెళ్లి వచ్చిన అనుభవాలు, ఫోటోలతో కాల్ ఆఫ్ ది వైల్డ్ పేరుతో ఒక పుస్తం వేశారు. ఈ మూడు పుస్తకాల వల్ల ఈ ఏడాదిగా కొందరికైనా వాళ్ల గురించి తెలుసుకునే అవకాశం దొరికింది.

చేతినిండా పుష్కలంగా డబ్బులు ఉండి వాళ్లు హాబీగా ఈ పని చెయ్యలేదు, లెక్చరర్లుగా ఉద్యోగాలు చేసి దాచుకున్న డబ్బులతో, ఆస్తులు కూడపెట్టాలన్న తాపత్రయం లేకుండా ఈ ప్రయాణాలు చేసారు. అబ్బురపరిచే జీవితం, నాలాంటి కొంతమందికి అసూయ కూడా కలిగించే జీవితం ఈ జంట జీవించింది.







# ఉల్లి రైతుకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటాం

**అటు రైతుకు, ఇటు వినియోగదారుడికి మేలు చేకూరే విధంగా చర్యలు చేపడుతాం**

**రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం**

**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆన్లైన్ పని చేయని పరిస్థితులలో వెంటనే ఆఫ్లైన్ లో కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాం**

**జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు**

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో..** ఉల్లి రైతుకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు..

సోమవారం కర్నూలు ఉల్లి మార్కెట్ యార్డ్ ను జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ పరిశీలించారు..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమన్నారు.. రైతులకు నష్టం, కష్టం లేకుండా పరిపాలన సాగాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ఆకాంక్ష అన్నారు..ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కర్నూలు ఉల్లి మార్కెట్ యార్డును సందర్శించామన్నారు.... కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాలతో పాటు తెలంగాణ, మహారాష్ట్ర నుండి కూడా కర్నూల్ మార్కెట్ యార్డ్ కు పెద్ద ఎత్తున ఉల్లి వస్తోందన్నారు..అటు రైతుకు, ఇటు వినియోగదారుడికి మేలు చేకూరే విధంగా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు..

గత పది రోజులుగా కర్నూల్ ఉల్లి మార్కెట్ గురించి వార్తలలో ప్రచురితం అవుతున్న ఉల్లి కథనాలను ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నామన్నారు.. ఈ కథనాల గురించి మంత్రి, కలెక్టర్, సెక్రెటరీ లతో కూడా ఎప్పటికపుడు చర్చిస్తున్నామన్నారు..

గత నెలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈనామ్ పోర్టల్ లో సాంకేతికంగా సమస్యలు రావడంతో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆన్లైన్ పని చేయని పరిస్థితులలో వెంటనే ఆఫ్లైన్ లో కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు..

గత అక్టోబర్ నెలలో కర్నూలు మార్కెట్ యార్డ్ కు 2 లక్షల 25 వేల క్వింటాళ్ల ఉల్లి వస్తే, గత ఏడాది అక్టోబర్ లో కేవలం 52 వేల క్వింటాళ్ల ఉల్లి మాత్రమే వచ్చిందన్నారు.. గత సంవత్సరం కంటే 4 రెట్లు అధికంగా దిగుబడి వచ్చినా రైతుకు నష్టం జరగకుండా కొనుగోలు చేయడం జరిగిందన్నారు..గత నెలలో కొనుగోలు చేసిన ధర కూడా సగటుగా 3 వేల 180 రూపాయలతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో అక్టోబర్ నెలలో కేవలం 52 వేల క్వింటాళ్ల ఉల్లి మాత్రమే వచ్చినప్పటికీ కూడా వారు కొనుగోలు చేసింది సగటుగా 2 వేల 400 రూపాయలు మాత్రమే అన్నారు.. గతం లో కంటే 4 రెట్లు దిగుబడి అధికంగా వచ్చినా, గత ప్రభుత్వం ధరలకంటే ఎక్కువ ధర ను రైతులు పొందారన్నారు..

మార్కెట్ యార్డ్ లో ఉన్న రైతులతో మాట్లాడినప్పుడు వర్షాలు పడ్డం వల్ల ఎకరానికి దిగుబడి 70 నుండి 80 క్వింటాళ్ల వరకు పెరిగిందని రైతులు చెప్పారన్నారు... దిగుబడి ఎంత వచ్చినా రైతులకు ఏమాత్రం నష్టం వాటిల్లకుండా కొనుగోలు చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుందన్నారు..

కర్నూలు మార్కెట్ యార్డ్ లో రెండు షెల్టర్లను ఏర్పాటు చేయడంతో పాటు హమాలీలకు తగిన సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు.. అలాగే ట్రాఫిక్ సమస్యను కూడా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు...

గత ప్రభుత్వం వ్యవసాయం, హార్టికల్చర్ లను గాలికొదిలేసిందన్నారు..గత ఐదేళ్ల కాలంలో ఒక ఎకరానికి కూడా డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వలేదని, ఇరిగేషన్ ను కూడా నీరు



కార్చారన్నారు..

2014-19 సంవత్సరంలో తమ ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాలకు 11వేల కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెట్టడం జరిగిందని, గత ప్రభుత్వం 5 ఏళ్ల పరిపాలనలో కనీసం 2 వేల కోట్ల రూపాయల నిధులను కూడా రాయలసీమ ప్రాంతాలకు ఖర్చు పెట్టలేదన్నారు... రైతాంగానికి ఉపయోగపడే విధంగా అటు ఇరిగేషన్ వ్యవస్థను,ఇటు రైతాంగాని కాపాడుకునే విధంగా ముందుకు వెళ్తామన్నారు..

చుట్టుపక్కల ఉన్న 8 జిల్లాలకు కర్నూలు మార్కెట్ యార్డ్ నడిబొడ్డున ఉన్నందున రైతులు ఇబ్బంది పడకుండా, దళారులు సిండికేట్ అవ్వకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కోడుమూరులో కూడా ఉల్లిమార్కెట్ ను అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు...

తొలుత మంత్రి ఉల్లి రైతులతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు... లాలప్ప, రామాంజనేయులు అనే రైతులతో మాట్లాడుతూ ఎకరానికి ఎంత ఖర్చు అవుతుంది? ఎంత దిగుబడి వస్తుంది? ట్రాన్స్పోర్ట్ చార్జీలకు ఎంత ఖర్చు అవుతుంది? తదితర విషయాలను అడిగి మంత్రి తెలుసుకున్నారు...కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్, మార్కెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# కార్తీక మాస మొదటి సోమవారం శివ నామ స్మరణంతో మార్మోగిన శివాలయాలు



**బేతంచెర్ల నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల మండల పరిధిలోని అతి పురాతన శైవ క్షేత్రం అగు శ్రీ భ్ర మరాంభా సమేత శ్రీ మల్లిఖార్జునస్వామి కొలువై ఉన్న శ్రీ ముచ్చట్ల క్షేత్రం నందు,బేతంచెర్ల పట్టణం నందుగల శ్రీ పూదోట లింగావదూత స్వామి వారి ఆశ్రమం ( పూదోట మఠం) నందు.సిద్ధప్ప దేవాలయం నందు ,స్థానిక మండలంలోని గోర్లగుట్ట గ్రామం లోని,శ్రీ రామేశ్వర స్వామి దేవాలయం నందు, ఎంబాయి గ్రామ పరిధిలో ఉన్న శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం నందు అలాగే మండలంలోని గ్రామాలలో ఉన్న శివాలయాలలో, శ్రీ క్రోధి నామ సంవత్సరం కార్తీక మాసం,మొదటి సోమ వారం (ఈ సోమ వారం ) న,

భక్తులు వేకువ జామున పుణ్య స్నానాలు ఆచరించి, భక్తి శ్రద్దలతో శివుడుకు రుద్రాభిషేఖం,భిల్వార్చన,మహా మంగళ హారతి మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.మంత్రోచ్చరణములతోవేద పండితులు శివునికి పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది శైవ క్షేత్రాలను పూల మాలలతో మామిడి తోరణాలతోఅలంకరించారు. భక్తులుశివ లింగాలకు పూజలు చేశారు. మహిళలు శివాలయాలలో,కార్తీక మాస దీపాలు వెలిగించారు. శివ నామ స్మరణతో శివాలయాలు మార్మోగాయి.నూతన కాంతులతో శోభాయన మానంగా దేధీప్య మానంగా,ఈ మొదటి సోమవారం శివాలయాలు ప్రతేకతను సంచరించుకున్నాయి. దేవాలయాల ప్రధాన



అర్చకులు, ఆలయాల కమిటి నిర్వాహకులు, దేవాలయ సిబ్బంది భక్తులకు తోడ్పాటును అందించారు.

# కరాటే విజేతలకు బహుమతుల పంపిణీ

**-కరాటే ఆత్మ స్థైర్యం పెంచుతుంది:**

**-మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి**



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 04.పల్లె వెలుగు న్యూస్ :** నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం ఆధ్వర్యంలో,జిల్లా సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన జిల్లాస్థాయి కరాటే పోటీల ముగింపు ఉత్సవం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్, మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల ఐ ఎం ఎ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు,క్రీడా భారతి నంద్యాల జిల్లా అధ్యక్షులు, శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్ అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.జిల్లా కరాటే సంఘం కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. కటాస్, కుమితే విభాగాలలో వివిధ వయస్సు కేటగిరీలలో పోటీలు నిర్వహించి విజేతలకు పతకాలు, ట్రోఫీలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కరాటే క్రీడ వలన బాలలలో శారీరక దారుఢ్యం, ఆత్మస్థైర్యం ఇనుమడిస్తాయని ఆత్మవిశ్వాసం మెరుగవుతుందని, క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయని తద్వారా వారు చదువులో కూడా రాణించడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రోత్సాహం అందించాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, క్రీడా భారతి నంద్యాల జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఎ. పి. రెడ్డి,కరాటే మాస్టర్లు బాలకృష్ణ, నూర్ భాషా, రామకృష్ణ, జోత్స్న,నాగేంద్ర, సుబ్బు, నవీన్, భరత్, జయచంద్ర, మనిషా రెడ్డి, రమణ, జాషువా, అఫ్జల్,ఉదయ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 88 ఫిర్యాదులు .**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**





**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.......** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 88 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) నాకు ఎస్ బి ఐ యోనో బ్యాంకు రివార్డు పాయింట్స్ పెంచుతామని చెప్పి నా మొబైల్ కు ఒక లింకు వచ్చిందని , నేను నమ్మి ఆ లింకు ను క్లిక్ చేస్తే నాకు ఎస్ బి ఐ యోనో బ్యాంకు యాప్ మాదిరిగా వచ్చిందని , నా బ్యాంకు వివరాలు ఎంటర్ చేయగానే నా బ్యాంకు ఖాతా ను సైబర్ నేరగాళ్ళు హ్యాక్ చేసి రూ. 47, 856 తీసుకున్నారని తిరిగి రికవరీ చేసి ఇప్పించాలని కర్నూలు , వాసవి నగర్ కు చెందిన మోహన్ ఫిర్యాదు చేశారు.

2) కర్నూలు కు చెందిన శారదమ్మ నా తమ్ముళ్ళకు అటెండర్ , వాచ్ మెన్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ. 5 లక్షల 50 వేలు తీసుకొని మోసం చేసిందని కర్నూలు బుధవార పేటకు చెందిన వాణీ పుష్పలత ఫిర్యాదు చేశారు.

3) వెల్దుర్తి కి చెందిన ప్రశాంత్ బాబు రూ. 4 లక్షలు తీసుకొని సివిల్ సప్లై లో సూపర్ వైజర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి మోసం చేశాడని కర్నూలు , శ్రీరామ్ నగర్ కు చెందిన అరుణాదేవి ఫిర్యాదు చేశారు.

4) పెద్దల ఆస్తి భాగంలో వచ్చిన రస్తా విషయంలో కోర్టు తీర్పు ఇచ్చినా కూడా శ్రీనివాసులు బెదిరింపులకు గురి చేస్తున్నారని కర్నూలు, కోత్తపేట కు చెందిన టి.రామకృష్ణ ఫిర్యాదు చేశారు.

5) నా కుమారుడు రవి కి 4 ఎకరాల పొలం, 2 ప్లాట్లు రాసి ఇచ్చినా కూడా నా జీవనాధారం కోసం ఉన్న పొలాన్ని కూడా రాసివ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కోడుమూరు కు చెందిన చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు.

6) నా బైక్ ను కర్నూలు , బళ్ళారి చౌరస్తా దగ్గర ఉన్న డి మార్ట్ సెల్లార్ పార్కింగ్ లో ఉంచాను. డి మార్ట్ లో షాపింగ్ చేసి వచ్చే లోపు నా బైక్ ను దొంగలించారని నాకు న్యాయం చేయాలని కర్నూలు, కప్పల్ నగర్ కు చెందిన బి. రమేష్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

# సప్తనది తీరంలో కార్తీకమాసం తొలి సోమవారపు పూజలు

**కొత్తపల్లి: నవంబర్ 04 పల్లె వెలుగు న్యూస్** మండల పరిధిలోని సప్తనది తీరంలోని సంగమేశ్వరంలో ఉమామహేశ్వరాలయంలో ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ ఆధ్వర్యంలో తొలి సోమవారపు పూజలు జరిగాయి. ఆలయ ప్రాంగణం నందు ఏర్పరచిన శ్రీ సత్యనారాయణ స్వామి ఉత్సవ విగ్రహములు, శ్రీ లలితా సంగమేశ్వర స్వామి ఉత్సవ విగ్రహములు, శివ కేశవ మూర్తులకు ఎంతో మంది దంపతుల జంటలతో సాముహిక సత్యనారాయణ వ్రతములు చేయించారు. అదేవిధంగా పుష్పార్చన, తులసీ దర్శన అర్చనలు, శ్రీ లలితా సంగమేశ్వరస్వామికి రుద్రాభిషేకములు, బిల్వర్చన, పుష్పార్చన, కుంకుమార్చన వంటి విశేష పూజా క్యాక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రీ లలితా సహస్త్రనామ పారాయణం, శ్రీ చక్ర కుంకుమార్చన, సాయం సంధ్యా పూజా సమయం నిర్వహించారు.



# టిడ్కో గృహాలలో వసతుల కల్పనకు చర్యలు

**మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు**



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.....** జగన్నాథ గట్టు వద్దనున్న టిడ్కో గృహాలలో అవసరమైన వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం అధికారులతో కలిసి కమిషనర్ టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలలో 255 బ్లాకుల్లో 10,000 వేల గృహాలు ఉన్నాయన్నారు. అందులో నివాసముంటున్న లబ్దిదారులు, ఖాళీగా ఉన్న గృహాలకు సంబంధించిన వివరాలతో పాటు విద్యుత్, తాగునీటి కనెక్షన్ వంటి వివరాలను తెలుసుకునేందుకు అధికారులు, సచివాలయ సిబ్బందితో సర్వే చేపట్టామన్నారు. వాటి ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని, అలాగే గృహాలలో తగు మరమ్మత్తు పనులను చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో టిడ్కో డిఈ గుప్తా, నగరపాలక టిడ్కో స్పెషలిస్ట్ అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



## నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**-నిర్ణీత గడువులోపల చట్ట పరిదిలో పరిస్కరించాలని ఆదేశాలు**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 04 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన"ప్రజా సమస్యల పరిష్కార వేధిక" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా జిల్లా ప్రజల సమస్యలను స్పష్టంగా తెలుసుకొని వాటిని చట్టపరిధిలో విచారించి న్యాయం అందించడానికి నంద్యాల జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలియజేశారు.నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన"ప్రజా సమస్యల పరిష్కార వేధిక" కార్యక్రమం 84 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి చట్ట పరిదిలో పరిస్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.అంతేకాక సబ్ డివిజన్ పరిధిలో సర్కిల్ పరిధిలో మరియు పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా "ప్రజా సమస్యల పరిష్కార వేధిక" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ,అక్కడికి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా విని చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని, సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయాలని, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పోలీసు అధికారులను ఆదేశించారు.వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని సమస్య తీవ్రత ఎలా ఉన్నా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి నిర్ణీత గడువు లోపల పరిష్కారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని ఎస్పీ ఫిర్యాదుదారులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు , సిఐ రాజా పాల్గొన్నారు.



## డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి



**పల్లె వెలుగు న్యూస్ పల్లె వెలుగు న్యూస్** :నందికొట్కూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న డైరీ వేజెస్ వారి శుద్ధ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని సోమవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వై నరసింహులు ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆనందు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలగా నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య డైలీ వేజెస్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పై నాయకులు డిమాండ్ చేశారు.భారత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పారిశుద్ధ్య డైలీ వేజెస్ కార్మికులను ఆప్కస్ లో కొనసాగించాలని అలాగే వారికి ప్రావిడెంట్ ఫండ్ మరియు ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఒకవైపు నిత్యావసర సరుకులు మరియు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుకున్నాయని పెరిగిన ధరలతో కార్మికులు వివరమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్మికుల వేతనాలు పెంచాలని వారికి మాస్కులు బ్లౌజులు మరియు సబ్బు నూనె వంటి వాటిని అందించాలని పై నాయకులు డిమాండ్ చేశారు .తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని పై నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ టి యు నంద్యాల డివిజన్ నాయకులు మరియు భవన నిర్మాణ కార్మిక నాయకులు డిపరూ ఫారుక్ ఖాజామియా పటాన్ రఫీ పారిశుద్ధ్య స్ కార్మిక సంఘం అధ్యక్షుడు అశోక్ చరిన వెంకటేశ్వర్లు లింగన్న రమణమ్మ పాల్గొన్నారు .



# ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి







## సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......**ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కు సంబంధించి వచ్చే ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను జాప్యం లేకుండా సంతృప్తికరమైన పరిష్కారమివ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. కొంతమంది అధికారులు వచ్చిన అర్జీకి సరైన ఎండార్స్మెంట్ ఇవ్వడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..కొన్ని శాఖల అధికారులు సంబంధం లేని అంశాలను అప్లోడ్ చేయడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు..ఇలా అప్లోడ్ చేసిన వెల్దుర్తి ఈఓపిఆర్డీ పై చార్జెస్ ఫ్రేమ్ చేయాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ , డిపిఓ ను ఆదేశించారు. అదే విధంగా కర్నూలు మున్సిపాలిటీకి సంబంధించిన టౌన్ ప్లానింగ్ విభాగపు అధికారిపై కూడా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఎండార్స్మెంట్, విచారణ నివేదిక లను అప్లోడ్ చేయడంపై అధికారులకు సరైన స్పష్టత లేదని, ఈ అంశాలపై జిల్లా అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఆర్ఓను ఆదేశించారు.

సిఎం కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులు 20 పెండింగ్ లో ఉన్నాయని, వాటికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ, సరైన విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అలాగే రీఓపెన్ కేసులకు సంబంధించి మొత్తం 21 కేసులు పెండింగ్ లో ఉన్నాయని, అందులో రెవెన్యూ లో 14, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ లో 3, సర్వే లో 2, పంచాయతీ రాజ్ 2, పోలీసు, ఆర్డబ్ల్యూఎస్ వద్ద ఒక్కొక్కటి ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, నాగ ప్రసన్న లక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ లపై నిబంధనలకు విరుద్ధంగా మోపిన నైట్ డ్యూటీలు, ఇసుక, రైస్ మిల్ డ్యూటీలను నిలిపివేయాలి

**-అర్హులైన వీఆర్ ఏలతో వెంటనే భర్తీ చేయాలని**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 04 .పల్లె వెలుగు న్యూస్** ):వీఆర్ఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఈరోజు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి,ఏసురత్నం, ఏ, నాగరాజు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిలు వి, బాల వెంకట్ శివరాం లు మాట్లాడుతూ

వీఆర్ఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ

రాష్ట్రంలో గత మే నెలలో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీఆర్ఏల సమస్యలు పరిష్కారం అవుతాయని, గత ఎనిమిది ఏళ్లుగా జీతాలు పెరగక అవస్థలు పడుతున్న వీఆర్ఏలకు నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా పే స్కేల్ జీతాలు చెల్లిస్తారని, రాష్ట్రవ్యాపితంగా ఖాళీగా ఉన్న వీఆర్ఓ, అటెండర్, వాచ్మెన్ రికార్డసిస్టెంట్ తదితర ఖాళీ పోస్టులు భర్తీచేసి ఏళ్ల తరబడి ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీఆర్ఏలకు న్యాయం జరుగుతుందని, నామినీలను వీఆర్ఏలుగా గుర్తిస్తారని ఎన్నో ఆశలతో వీఆర్ఏలు ఎదురుచూస్తున్నారు.గత వైయస్ఆర్ సిపి పాలనలో విఆర్ఏల జీతాలు పెంచకుండా నిర్లక్ష్యం చేసింది. ఆ సందర్భంగా విజయవాడలో ధర్నా చౌక్ లో వేలాది మంది వి.ఆర్. ఏలు జీతాలు పెంచాలని కోరుతూ ధర్నా నిర్వహించిన సందర్భంగా నాడు ప్రతిపక్ష నాయకునిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి గారు ఆ ధర్నాలో స్వయంగా పాల్గొని 'మన ప్రభుత్వం" వచ్చిన వెంటనే వి.ఆర్.ఏల జీతాన్ని రూ.15,000/-లకు పెంచుతామని ప్రకటించారు. తెలంగాణా రాష్ట్రంలో ప్రభుత్వం ప్రస్తుతం అక్కడి వి.ఆర్.ఏలకు పే స్కేల్ జీతాలు చెల్లిస్తున్నది. ఆ విధంగా మన రాష్ట్రంలో కూడా పే స్కేల్ జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వీఆర్ఏ ల




పై అదనపు పనిభారం రోజురోజుకు మోపుతూ వీఆర్ఏలు మానసింగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ విధమైన భద్రత, రక్షణ సౌకర్యాలు కల్పించకుండా బలవంతంగా నైట్ డ్యూటీలు చేయిస్తున్నారు. పైగా అక్రమ ఇసుకను అడ్డుకునేందుకు, మరియు రైస్ మిల్లుల వద్ద అదనపు డ్యూటీలు వేస్తున్నారు. బలవంతంగా డ్యూటీలు చేయిస్తున్నారు కానీ భద్రత గురించి పట్టించుకోవడం లేదు. టిఏలు డిఏలు కూడా చెల్లించడంలేదు. వీఆర్ఏల విధివిధానాలకు తిలోదకాలిచ్చి ఈ రకంగా అదనపు పని భారం మోపటం చట్ట విరుద్ధం. కనుక వెంటనే ఇటువంటి అదనపు పని భారం నుండి వీఆర్ఏలను మినహాయించాలని కోరుతున్నాము.

# సీసీ రోడ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రానీయకండి








**-సచివాలయ సిబ్బంది నిబంధనలకు లోబడి పనిచేసేలా చర్యలు తీసుకోండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 04 .పల్లె వెలుగు న్యూస్** ):జిల్లాలో శంకుస్థాపన చేసిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు ఇసుక కొరత రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గనుల శాఖ, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేసిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాలను శత శాతం పూర్తి చేశారని కలెక్టర్ సంబంధిత అధికారులను అభినందిస్తూ పెండింగులో వున్న పెన్షన్ మొత్తాలను తిరిగి జమ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెన్షన్ మొత్తాన్ని తిరిగి చెల్లించని నెరవాడ సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేశామన్నారు. అతనిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయాలని సంక్షేమ శాఖ డిడిని కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బంది సిసిఏ రూల్స్ కు లోబడి పని చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలను ఆదేశించారు. వారంలో రెండు పర్యాయాలు సచివాలయాలను పర్యవేక్షించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేయాలన్నారు. పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు మరణించి ఉంటే సంబంధిత వివరాలను నివేదికల్లో పొందుపరచాలన్నారు. వలసలు వెళ్లి లేదా అందుబాటులో లేక రెండు నెలల పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెల మొత్తం పెన్షన్ పొందేందుకు అవకాశం కల్పిస్తామన్నారు.అటవీ ప్రాంత పరిధిలోని 48 చెంచు గూడెంలలో 14 మండలాల సచివాలయ సిబ్బంది బృందాలను పైలెట్ సర్వే నిమిత్తం పంపామని సంబంధిత సిబ్బందికి స్థానికంగా సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బందికి పెండింగ్ లో ఉన్న ఇంక్రిమెంట్లు మంజూరు చేయడంతో పాటు అర్జిత సెలవులను సర్వీస్ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అలాగే పనిచేయని ఫింగర్ ప్రింట్ డివైజ్ లను మరమ్మత్తులు చేసి వినియోగం లోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితాని సిద్ధం చేశామని ఈనెల 9, 10 మరియు 23, 24 తేదీలలో ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరించి జాబితాలో చేర్పులు మార్పులు చేయాలన్నారు. నంద్యాల, డోన్ డివిజన్లలో రైల్వే శాఖకు సంబంధించి పెండింగ్ లో ఉన్న రోడ్డు ఓవర్ బ్రిడ్జ్, రోడ్డు అండర్ బ్రిడ్జ్ పనులకు సంబంధించిన నివేదికలను పంపాలన్నారు. ఈనెల 9వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీశైలం పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. విజయవాడ – శ్రీశైలం మధ్య సీ ప్లేన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే అవకాశం వుందని ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా పర్యాటక, రెవెన్యూ, పంచాయతీరాజ్, దేవాదాయ, జలవనరులు, మత్స్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ కింద గోకులం షెడ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలు మంగళవారం సాయంత్రంలోగా పంపాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పల్లె వనాలు, పశుగ్రాసం, సోక్ పిట్ల నిర్మాణాలకు కూడా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.

## నగరంలో రోడ్లపై ఎక్కడా గుంతలు ఉండకూడదు.

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 4 .పల్లె వెలుగు న్యూస్** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన వీధులు, చిన్న వీధుల్లో ఎక్కడా గుంతలు లేకుండా పూడ్చాలని కమిషనర్ ఎన్.మౌర్య ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో రోడ్లపై గుంతలు పూడ్చడం, గత వారం ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సోమవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 15 లోపు నగరంలో అన్ని వీధుల్లో గుంతలు లేకుండా పూడ్చేందుకుయుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే పలుచోట్ల ఇంజినీరింగ్ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని, పనులు వేగవంతం చేయాలని అన్నారు. ప్రతి సోమవారం ప్రజల నుండి వచ్చిన వినతులను ఏ మేరకు పరిష్కరించారని తెలుసుకుని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. అలాగే నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత బాగా చేపట్టాలని అన్నారు. పెండింగ్ పన్నులు వసూళ్లు త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నగరంలో అనధికారిక లేఔట్లు, భవన నిర్మాణాలు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, డిసిపి మాహాపతి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, సూపరింటెండెంట్లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఓ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి



## -పెండింగ్ లో ఉన్న పిజిఆర్ఎస్ ఫిర్యాదులను క్లియర్ చేయండి
## -పిజిఆర్ఎస్ కు 178 విజ్ఞప్తులు
## - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 04 .పల్లె వెలుగు న్యూస్** ):ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించి పెండింగ్లో ఉన్న 1020 దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం –(పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వెంటనే పరిష్కారం చూపాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని పదేపదే చెబుతున్నా ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపల పరిష్కరించే సమస్యలను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న 1020 ఫిర్యాదులలో 759 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నాయని... ఆర్డీఓలు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వారంలో మూడు రోజులు జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పిజిఆర్ఎస్ ఫిర్యాదులతోపాటు సంబంధిత శాఖల ప్రగతిపై పర్యవేక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదులను సరైన రీతిలో ఎండార్స్ ఇవ్వకపోవడం వల్లే రీఓపెన్ అవుతున్నాయని సమస్యలపై కనీస దృష్టి పెట్టడం లేదని కలెక్టర్ తెలిపారు. రీ ఓపెన్ అయ్యే ఫిర్యాదుల కంటే ముందే సంబంధిత అధికారులకు మెమో వెళ్లాలని కలెక్టర్ పిజిఆర్ఎస్ అధికారులను ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలులి

1) నంద్యాల పట్టణంలోని జగజ్జనని నగర్ కు చెందిన ఉమాదేవి తాను కర్నూలు వెంచర్ సర్వే నంబర్ 1722 లో 2.50 సెంట్ల స్థలం వున్నదనీ స్థలం పక్కన దక్షిణం వైపు మరియు తూర్పు వైపు పంట కాలువ ప్రవహిస్తున్న నేపథ్యంలో పంట కాలువను ఆక్రమించుకున్న కొందరు నా స్థలాన్ని కూడా ఆక్రమించుకున్నారని...రీ - సర్వే జరిపించి తనకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.లి

2) శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామ కాపురస్తుడు చిన్న కొండలు ఐటిఐ ఉత్తీర్ణతై సున్నిపెంట ఆర్డబ్ల్యుఎస్ లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్నానని ప్రస్తుతం విధుల నుండి తొలగించే అవకాశం వుందని ఉద్యోగం కొనసాగేలా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.



3)బేతంచేర్ల మండలం సీతారామాపురం గ్రామ వాస్తవ్యుడు సురేంద్ర తన ఇంటికి ఎదురుగా సిమెంట్ ఫ్యాక్టరీ ఉన్నదనీ ఆ సిమెంట్ ఫ్యాక్టరీ ఉండడం వల్ల దుమ్ము, ధూళి వస్తుంది దాని వల్ల పిల్లలు,పెద్ద వాళ్ళు అనారోగ్యం తో బాధ పడుతున్నారని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.లి

ఇంకా ఈ కార్యక్రమంలో 178 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



# విద్యార్థులకు భగవద్గీత పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి

## -భగవద్గీత -జీవనగీత
## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.




**నందికొట్కూరు . నవంబర్ 04 పల్లె వెలుగు న్యూస్** భగవద్గీత మానవుడు ఎలా శ్రేష్ట మానవుడుగా పరిణతి చెందవలెనో, జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవలెనో తెలుపుతుందని, భగవద్గీత జీవనగీత అని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు.నందికొట్కూరు పట్టణంలోని నవనంది విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదం విద్యార్థులకు ఉచితంగా అందించే కార్యక్రమంలో వారు విద్యార్థులను ఉద్దేసించి భగవద్గీతపై ప్రవచించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లా విశ్రాంత వైద్య అధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు మాట్లాడుతూ విద్యార్థులకు భగవద్గీత పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని, అప్పుడే సమాజంలో దుష్పరిణామాలు దూరమవుతాయన్నారు. నవనంది విద్యాసంస్థల అధినేత శ్రీధర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు శివశంకర రెడ్డి, పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులందరికీ మానవులందరికీ భగవద్గీత ఉచిత పుస్తక ప్రసాదం అందించారు.



# శిల్పా కుటుంబం నిరంతరాయంగా ప్రజా సేవలను అందిస్తోంది

## -మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 04 పల్లె వెలుగు న్యూస్** ):శిల్పా కుటుంబం గత రెండు దశాబ్దాలకు పైగా శిల్పా సేవా సమితి కార్యక్రమాలను నిరంతరాయంగా కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా సేవలను అందిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. సోమవారము శిల్పా సేవా సమితి కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార యూనిట్ లిమిటెడ్ అనంతపురం వారి ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాల పాలక వర్గ సభ్యులకు మరియు సభ్యులకు సహకార సంఘం నిర్వహణ, విధులు, భాధ్యతలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి హాజరై అర్హులైన 189 మంది మహిళలకు 30లక్షల 20వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో రాయల సీమ సహకార శిక్షణా కేంద్రం కో ఆపరేటివ్ విద్యా కమిషనర్ నరసింహా రెడ్డి, రిసోర్స్ పర్సన్ భాస్కర్ రెడ్డి స్వయం సహాయ క మహిళలకు శిక్షణ అందించారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలకు పైగా నంద్యాలలో శిల్పా సేవా సమితి అధ్వర్యంలో నిరంతరంగా పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. పేదింటి మహిళల ఆర్థిక స్వావలంబన శిల్పా మహిళా సాహకార్ బ్యాంక్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. ఈ విధంగా అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని, ఐతే తాము చేస్తున్న సేవా కార్యక్రమాలు సవ్యంగా కొనసాగకుండా కొందరు అడ్డుకొనే ప్రయత్నాలు చేయడం సరికాదని హితవు పలికారు. ప్రజలకు అందించే సేవా కార్యక్రమాలు చేయడంలో తమతో పోటీ పడాలే తప్ప అనవసర విమర్శలు తగవన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యార్థి ఉద్యమం లో విప్లవోద్యమాల వేగుచుక్క

## -పి.డి.ఎస్.యు 50 వసంతాల(గోల్డెన్ జూబ్లీ పోస్టర్ ఆవిష్కరణ



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 04 పల్లె వెలుగు న్యూస్** ):విప్లవోద్యమాల వేగుచుక్క ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) 50 వసంతాల పోస్టర్ లను నంద్యాల నగరం నందు పి.డి.ఎస్.యు పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకుడు షాహిద్ ఆవిష్కరించారు.నంద్యాల లో మున్సిపాలిటీ హాలులో రాష్ట్ర సభ లో జరుగుతోంది ,దీనికీసభా అధ్యక్షులు రఫీ పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు వక్తలు : ఎం .రామకృష్ణ పి.డి.ఎస్.యు జాతీయ కన్వీనర్, రాష్ట్ర అధ్యక్షుడు హృదయరాజ్ ,కె.నాగరాజు సి.పి.ఐ. (యమ్ .ఎల్ ) న్యూడెమోక్రసీ ఉమ్మడి కర్నూల్ జిల్లా కార్యదర్శి ,ఎస్.కిరణ్ కుమార్ పి.డి.ఎస్.యు (ఏ పిప్రధాన కార్యదర్శి ) పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వెంకటరెడ్డి ,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎ.సాంబ ,బి.వెంకటేశ్వర్లు జౌంట్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు,ఎం.సత్యన్న ఉమ్మడి కర్నూల్ కార్యదర్శి . అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర కార్యదర్శి వి.బీమశంకర్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీదేవి ,కె.భాను ప్రసాద్ పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ,బి.సిద్దు పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి, రూపశంకర్ పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి, సోమశేఖర్ పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకుడు ,షాహిద్ పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకుడు ,గని రాజు పి.డి.ఎస్.యు జాతీయ నాయకులు ప్రతినిదులు సందేశాలు ,అరుణోదయ కళాకారుల కలరూపాలు ఉంటాయి.సభను విద్యార్థులు, మేధావులు,పి.డి.ఎస్.యు పూర్వవిద్యార్డులు, ప్రజలు అందరూ విజయవంతం చెయ్యాలని కోరుతున్నాం.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా విముక్తి పోరాటాల ప్రభావంతో ఉస్మానియాలో పురుడు పోసుకున్న పిడిఎస్ యు(1974 అక్టోబర్ 12 నాటికి) 50 వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కార్యవర్గం విద్యార్థి లోకానికి పిలుపు నిచ్చారు. 60 దశకంలో గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు, శ్రీకాకుళ, నక్సల్ బరి పోరాటాల ప్రేరణతో ప్రగతిశీల విద్యార్థులు నూతన సమాజ స్థాపన కోసం విద్యార్థులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. ఉస్మానియా అరుణ తార కామ్రేడ్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ తోపాటు అనేకమంది విద్యార్థి రత్నాలు తమ విలువైన ప్రాణాలను ప్రజల కోసం అర్పించారు. వారు అందించిన ఉద్యమాల స్ఫూర్తితో నేటికీ ప్రగతిశీల విద్యార్థులు సమానసమాజ స్థాపన కోసం కృషి సాగిస్తున్నారు. భారతదేశంలో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన మెకాలే విద్యా విధానమే నేటికీ కొనసాగుతుంది అని మోడీ ప్రకటించి అశాస్త్రీయమైన, హేతుబద్ధత లేని పుక్కిటి పురాణాలతో నిండి వున్న నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చారు. తార్కిక జ్ఞానాన్ని పెంపొందించ వలసిన విశ్వవిద్యాలయాలు చిలక జ్యోతిష్యం, వాస్తు శాస్త్రాలు సిలబస్ గా తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలను బ్రాహ్మణ అగ్రహారాలుగా మారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. శాస్త్రీయ విద్య లక్ష్యంగా, అందరికీ అందుబాటులో ఉండే విద్య కొరకు ఏర్పడిన పిడిఎస్ యు తమ లక్ష్యానికి అనుగుణంగా రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుంది. 50 వసంతాల సందర్భంగా విద్యార్థులను చైతన్యం చేయడానికి కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు నాయకులు చందు వేణు శీను బాలకృష్ణ హరి శివ వెంకట్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళ భూమిపై సర్వహకులు కల్పించి పట్టా మంజూరు చేయాలి

## -ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 04 . పల్లె వెలుగు న్యూస్** :ప్రభుత్వాలు మారిన గిరిజన బ్రతుకులు మారలేదు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి ఐఏఎస్ కి వినతి పత్రం సమర్పించిన జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, గిరిజన రైతు లక్ష్మ నాయక్ ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరుగుతున్న కనికరించని చాగలమర్రి తాసిల్దార్ 35 ఏళ్లుగా పూర్వం నుండి సాగు చేస్తున్న గిరిజన రైతు బి వీరమ్మ భాయి భూమిపై సర్వ హక్కులు కల్పించి పట్టా మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కలెక్టర్ ను కోరారు.ఈ మేరకు సోమవారం నంద్యాల జిల్లా శాంటినరీ హాల్లో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో గిరిజన రైతు లక్ష్మా నాయక్ తో పాటు రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ లు కలెక్టర్ శ్రీ రాజకుమారి గారిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ

చాగలమర్రి మండలం ముత్యాలపాడు తండా గ్రామానికి చెందిన బి వీరమ్మ బాయ్ కి 959 సర్వే నంబర్లో 5 ఎకరాల భూమి కలదు 35 ఏళ్లుగా పూర్వం నుండి ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. అయితే అధికారికంగా ఆన్లైన్లో గాని పట్టా ధ్రువపత్రం గాని ఇంతవరకు ఇవ్వడం లేదు. రెవెన్యూ రికార్డు పత్రంలో వీరమ్మ బాయ్ పేరే ఉందని కలెక్టర్కు రికార్డు పత్రాన్ని చూపించారు. కొన్ని సంవత్సరాలుగా తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదని కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన రైతుకి ప్రభుత్వం ఆదుకొని ఆ భూమిపై సర్వహక్కులు కల్పించి పట్టా మంజూరు చేయాలని కోరారు.



# కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న విద్యార్థులకు సులభంగా ఉద్యోగాలు








**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 04 పల్లె వెలుగు న్యూస్** రామకృష్ణ డిగ్రీ కళాశాలలో కెరియర్ గైడెన్స్‌పై ఆహ్వానిత ప్రసంగం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మరియు రిసోర్స్ పర్సన్ ప్రొ. ఎల్.వేణు గోపాల్ రెడ్డి మాజీ చైర్మన్ ఎక్స్ వైస్ ఛాన్సలర్,కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సబ్జెక్టుతో పాటు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న విద్యార్థులు సులభంగా ఉద్యోగాలు పొందుతున్నారని అన్నారు.యూనివర్సిటీల్లో కెరీర్ అవకాశాలు ఎలా లభిస్తున్నాయో కూడా వివరించిన ఆయన, బీబీఏ, బీకామ్ కోర్సులు బాగా తెలిసిన కోర్సులని, బీబీఏ విద్యార్థులు ఉద్యోగాలను ఎలా చేజార్చుకుంటున్నారు వంటి ప్రధాన అంశాలపై దృష్టి సారించారు. విద్యార్థులందరూ లైబరీ ఇ-కామర్స్ ల్యాబ్ మరియు ల్యాబ్‌లను ఉపయోగించాలని కళాశాల లో ఉన్న ఇటువంటి సౌకర్యాలు ఎక్కడ లేవని ఆయన సలహా ఇచ్చారు, తద్వారా వారు జ్ఞానాన్ని సుసంపన్నం చేసుకోవచ్చు అని తెలిపారు.రాబోయే పోటీ విద్యార్థులతో పోటీ పడవచ్చు, అతను విద్యార్థులను చురుకుదనంతో ఉండాలని మరియు వారు అన్ని స్ట్రీమ్‌లలో జ్ఞానాన్ని పొందాలని సూచించారు. ఇంజినీరింగ్ కోర్సులు మరియు బిబిఏ, బిసిఎ మధ్య అనేక అవకాశాలు ఉన్నాయి. గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, చాలా మంది యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారని, చాలా రోజుల క్రితం ఎంబీఏ అడ్మిషన్లు ఎలా జరిగేవి, కానీ ఇప్పుడు పరిస్థితి అనుకూలంగా లేదని ఆయన అన్నారు. అనేక ఉద్యోగాలు అందుబాటులో ఉన్నా విద్యార్థులు వాటిని సక్రమంగా వినియోగించుకోవడం లేదని, ఇప్పుడు పీజీ కంటే డిగ్రీ కోర్సులకే ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. శాస్త్రవేత్తలు వ్రాసిన పుస్తకాలను చదివే అలవాటును పెంపొందించుకోవాలని విద్యార్థులకు సలహా ఇచ్చిన అతను ప్రత్యేకంగా సివి రామన్ అనే పేరును పేర్కొన్నాడు, ముఖ్యంగా గ్రాడ్యుయేషన్‌లో ఉన్న సైన్స్ గ్రూపులు భారతదేశంలో కాకుండా విదేశాలలో అవకాశాలను పొందుతున్నాయని ఆయన దృష్టి సారించారు. అని కూడా చెప్పారుకేంద్రీయ విశ్వవిద్యాలయాలు సైన్స్ నేపథ్యం ఉన్న విద్యార్థులకు నిధులు సమకూరుస్తున్నాయి.

సుందరమైన ప్రొఫెషనల్ యూనివర్సిటీ, ఢిల్లీ యూనివర్శిటీ మొదలైన వాటిని రీగ్రేడ్ చేయడం గురించి ప్రస్తావించారు. దక్షిణ భారత విద్యార్థులందరూ మనకు కనిపిస్తారు. ఈ యూనివర్సిటీల్లో 3000 మంది విద్యార్థులు ఉన్నారని, నాణ్యమైన విద్య మాత్రమే కారణమని, విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై దృష్టి సారించాలని, మంచి జ్ఞానాన్ని పొందాలని సూచించారు. ఓర్పు, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు వారి ప్రవర్తనా దృక్పథం అక్కడ క్యారర్‌లో విజయవంతం కావడానికి ప్రధాన పాత్ర పోషిస్తాయని, క్యాంపస్‌లో ఉన్న అన్ని సౌకర్యాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు, తద్వారా ఉద్యోగాలు పొందడం సులభం అవుతుంది. విద్యార్థులు నాణ్యమైన శ్రవణ నైపుణ్యాలను కలిగి ఉండాలని ఈ మూడు సంవత్సరాలు మీరు సంపన్న మార్గంలో ఉపయోగించుకోవాలని అన్నారు.

అనంతరం ఛైర్మన్ ప్రసంగించారు. రామకృష్ణ రెడ్డి విద్యార్థులకు క్యారర్ డెవలప్‌మెంట్‌పై కూడా సలహా ఇచ్చారు, అతను ఎస్ఆర్కెడిసి ఇంక్యుబేషన్ సెంటర్ సౌకర్యాలను కూడా ఉపయోగించమని సలహా ఇచ్చరు, స్టార్టప్‌లను స్థాపించడానికి విద్యార్థులు కూడా విద్యార్థులను ప్రశ్నలు అడగాలని మరియు అవసరమైనప్పుడు తన సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. చివరగా ముఖ్య అతిథిని సన్మానించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి తో పాటు కళాశాల ఛైర్మెన్ రామకృష్ణ రెడ్డి, కళాశాల డైరెక్టరు హేమంత్ రెడ్డి మేనేజ్మెంట్ అధ్యాపకుల ఇంతియాజ్ అహ్మద్, శ్రావణి కుమారీ తో పాటు మిగతా అధ్యాపక బృందం మరియు విధ్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై... నిరంతరం పోరాటాలు. సిపిఎం



**జూపాడుబంగ్లా నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** కష్టజీవుల జీవితాల్లో వెలుగు నింపే దిశగా ఎర్రజెండా పార్టీ వారి పక్షాన నిలబడి పనిచేస్తుందని మండల కన్వీనర్ ఎం కర్ణ అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు పేదరికంలోనే మగ్గుతున్నారని ప్రశ్నించారు. అందుకే పేదలు, ధనికులనే తేడాలేని సమాజం కోసం కష్టజీవులంతా పోరాటాలకు రావాలన్నారు.ప్రపంచ దేశాలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నాయనిఅందులో భాగముగానే శ్రీలంకలోనూతనంగా కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. ఈ దేశంలో కమ్యూనిస్టులకు చరిత్ర ఉందని, ప్రజల కోసం పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు. భవిష్యత్తులో ఎర్రజెండా ఆధ్వర్యంలో ఉద్యమాలు పోరాటాలు చేస్తామని మండల ప్రజలు సిద్ధంగా ఉండాలని, పోరాటాలను ఆదరించించాలని కలిసిరావాలని కోరారు.1952 లోనే ఈ ప్రాంతంలో ఎర్రజెండా ఎమ్మెల్యేగా సంద్ర పుల్లారెడ్డిని ప్రజల ఆదరించి అసెంబ్లీకి పంపారని వారు గుర్తు చేశారు. కమ్యూనిస్టుల ఉద్యమాలకు గడ్డ అయినా నందికొట్కూరు లోని డిసెంబర్ 9, 10 సిపిఎం పార్టీ రెండవజిల్లా మహాసభ లు రాయల్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో జరుగుతాయన్నారు. భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాలలో ప్రజలందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా రెండవ మహాసభల కొరకు మాస్ పండు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఏ రాము, సీనియర్ నాయకులు శ్రీనివాసులు రంగమ్మ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయఅవార్డు గ్రహీతకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం.




**బేతంచెర్ల నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల పట్టణం శేషారెడ్డి హై స్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయుడు గా విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించిన రిటైర్డ్ హెడ్ మాస్టార్ చితంబర శాస్త్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్త, దార్మిక సేవా దాత గుండా గోపాల్ మరియు మధు సూదన్ రెడ్డిలు సోమవారం నాడు ఉపాధ్యాయుడగు, విజయ కుమార్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రధానం చేశారు. వీరు మాట్లాడుతూ బేతంచెర్ల సమాజంలో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన ఉపాధ్యాయుడు మన టీచర్ విజయ కుమార్ అని అన్నారు. అందుకొరకై అవార్డును బహుకరించి పూల మాలలతో శాలువా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలోకంద గడ్డల రామ్మూర్తి, అనుముల మాణిక్యం శెట్టి మరియు సహచర ఫౌండేషన్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ జ్యోతిరత్నకుమారి

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 4పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్) కార్యక్రమంలో మండల తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏడు మంది లబ్ధిదారులు భూమి సమస్యలు,ఆన్లైన్ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కూడా రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.




# విజయవంతంగా ముగిసిన 68 వ రాష్ట్ర స్థాయి యస్.జి.యఫ్ అండర్ -17 టేబుల్ టెన్నిస్ బాల బాలికల క్రీడలు

## క్రీడల ద్వారా విద్య ఉద్యోగాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలి : యన్ ఆర్ ఐ సురేంద్రనాథ్ రెడ్డి.

**నంద్యాల ప్రతినిధి నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్**
గత రెండు రోజులుగా నంద్యాల పట్టణంలో ని స్థానిక పద్మావతి నగర్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం లో జరుగుతున్న అండర్– 17 ఎస్.జి.ఎఫ్ బాల,బాలికల టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి క్రీడలు నేటితో ముగిశాయి.ఈ కార్యక్రమానికి కాలిఫోర్నియా లో నివాసం ఉంటున్న యన్.ఆర్.ఐ సురేంద్ర నాథ్ రెడ్డి , స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టేబుల్ టెన్నిస్ రాష్ట్ర పరిశీలకు శ్రావణ్ కుమార్,ఐ.ఎం.ఎ మాజీ అధ్యక్షుడు డా: రవి క్రిష్ణ,నంద్యాల డి.యస్.డి.ఓ.– ఎం.ఎన్.వి.రాజు ముఖ్య అతిథులుగా హాజరై ఫైనల్ మ్యాచ్ కు ముందు క్రీడాకారులను పరిచయం చేసుకుని కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు.నంద్యాల జిల్లా విద్యా శాఖ అధికారి పి.జనార్దన రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉన్నతాధికారి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ భానుమూర్తి రాజు సలహాలు, సూచనలతో ఈ కార్యక్రమము నంద్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో రిజర్వేషన్ ద్వారా ప్రతిభ కలిగిన క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు సాగాలని కోరారు.అనంతరం టేబుల్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి క్రీడలలో టీం మరియు వ్యక్తిగత విభాగాల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ టేబుల్ టెన్నిస్ కోచ్ ముంతాజ్ బేగం, ఏ.పీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ రెడ్డి ,నంద్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర ,దండే నాగరాజు, ట్రేజరర్ భుజంగ రావు,టోర్నమెంట్ టెక్నికల్ అడ్వైజర్ విశ్వనాథ్, ఫిజికల్ డైరక్టర్ లు వెంకటేశ్వర్లు, రాజశేఖర్,వెంకటేష్,శేషు, సుంకన్న, షేక్ షావలి, భరత్ రెడ్డి ,నాగరాజు,సురేష్ నాయుడు,చంద్ర ,దాసు, సురేంద్రనాథ్ రెడ్డి, రాంబాబు , క్రిష్ణయ్య,చంద్రావతమ్మ ,కవిత, శివమ్మ ,రేణుక, తదితరులు పాల్గొన్నారు.




# బస్సు సర్వీసులను పెంచి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్**
ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో బస్సు సర్వీసులను పెంచి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు సోమవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ డిపో నుండి కర్నూలుకు రెండు నూతన ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బస్సు సర్వీసులను తొలగించడం జరిగిందన్నారు మన ప్రభుత్వం అలా ఉండదని ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇప్పటికే నాలుగు సర్వీసులు కొత్తగా ప్రారంభించామన్నారు ఇంకా నూతన సర్వీసులను తీసుకొస్తామని ఆమె తెలిపారు. అలాగే హైదరాబాద్కు ఉదయం వెళ్లే సర్వీసులు లేవని త్వరలోనే ఉదయం పూట ఆళ్లగడ్డ డిపో నుండి హైదరాబాద్ వెళ్లడానికి బస్సులు ఏర్పాటు చేస్తామని తిరుమలకు శ్రీశైలం వెళ్లే భక్తులకు బస్ సర్వీసులు పెంచి ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు కర్నూల్ కి వెళ్లే బస్సులు 12 స్టాప్ లు ఉన్నాయని స్టాపులు తగ్గించాలని ప్రయాణికులు ఎమ్మెల్యే దృష్టికి తేవడం జరిగింది ఆర్ ఎం తో మాట్లాడి కచ్చితంగా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా గతంలో రద్దు అయిన బస్సు సర్వీసులను పునర్దిస్తామని ఎమ్మెల్యే ఆమె తెలిపారు, అలాగే బస్టాండులో ప్రస్తుతానికి రెండు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయని కొత్తగా రెండు మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని ప్రయాణికులు ఎవరు ఇబ్బంది పడకుండా ఉండాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా అన్నారు. ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోకు పూర్వ వైభవం చేస్తామన్నారు. ప్రారంభోత్సవానికి ఆర్టీసీ డిఎం తిరుపతయ్య ఆర్టీసీ సిబ్బంది కౌన్సిలర్ హుస్సేన్ టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక గౌరవ శాసనసభ్యులు

**శ్రీశైలం నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** స్థానిక గౌరవ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి కార్తీకమాసంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. క్యూలైన్లు, విరాళాల సేకరణ కేంద్రం మొదలైన వాటిని వారు పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యుల వారు మాట్లాడుతూ క్యూలైన్లలో వెళ్తున్న భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

సర్వదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం క్యూలైన్ల ద్వారా వెళ్ళే భక్తులు సౌకర్యవంతంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునే విధంగా ఆయా చర్యలు చేపడుతుండాలన్నారు.

గోసంరక్షణశాలను పరిశీలన:

శాసనసభ్యుల వారు దేవస్థానం గో సంరక్షణశాలను కూడా సందర్శించారు. గో సంరక్షణకై తీసుకోబడుతున్న చర్యలు, రోజువారి గోగ్రాస వినియోగం, గోసంరక్షణకై వినియోగించే ఔషధాల వివరాలు, విభూతితయారీ, విభూతి అమ్మకాలు మొదలైన అంశాలను పరిశీలించారు.

దేవస్థాన ఇంఛార్జి కార్యనిర్వహణాధికారి ఈ. చంద్రశేఖరరెడ్డి ఆయా వివరాలను గౌరవ శాసనసభ్యుల వారికి వివరించారు.

ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యుల వారు మాట్లాడుతూ అవసరం మేరకు గోసంరక్షణ కోసమై గోశాలలో మరో షెడ్డును కూడా నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

ముఖ్యంగా గోవులన్నింటికీ శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా పౌష్టికమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఎప్పటికప్పుడు గోవులకు తగినంత మేత, తాగునీరు అందించేందుకు అన్ని చర్యలు చేపడుతుండాలని గోశాల సిబ్బందికి సూచించారు. గోవులకు అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటికి కాలానుగుణంగా టీకా మందులు వేయించాలని సిబ్బందికి సూచించారు. గోసంరక్షణకు అవసరమైన అన్ని ఔషధాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

తరువాత గోసంరక్షణశాలలోని విభూతి తయారీ కేంద్రంలో విభూతి తయారీ ప్రక్రియను పరిశీలించారు. ఆలయాన్ని సందర్శించే భక్తుల రద్దీకనుగుణంగా విభూతి తయారీ ఉండాలన్నారు.

ఈ సందర్భంగా శాసనసభ్యుల వారి సమక్షములో ఎల్.వి. ప్రసాదరెడ్డి, మార్కాపురం వారు పలు రకాల గోవుల ఔషధాలను గో సంరక్షణశాలకు విరాళంగా అందజేశారు.

ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ వారి తండ్రిగారైన పశువైద్యులు స్వర్గీయ డా.ఎల్.వి. నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఈ గోవులకు సంబంధించిన మందులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో దాత కుటుంబసభ్యులు కూడా పాల్గొన్నారు.




# అహోబిలం చెంచు కాలనీలలో సమగ్ర సర్వే నిర్వహించిన అధికారులు..



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్**
ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం చెంచు కాలనీలో సమగ్ర సర్వేను సోమవారం అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అహోబిలం గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహ మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ ఎంపీడీవో మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో మండలంలోని అహోబిలం గ్రామంలో నివసిస్తున్న చెంచు గిరిజనుల ఇళ్లకు సంబంధించి సమగ్ర సర్వేను చేపట్టడం జరిగిందన్నారు. ఈ సర్వేలో భాగంగా గిరిజనులకు ప్రభుత్వపరమైన పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. 34 కాలమ్స్ తో కూడిన సమగ్ర సర్వేను రూపొందించి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన కాలనీలోని ఇళ్లలో మౌలిక సదుపాయాలు, టాయిలెట్ వసతులు, రోడ్లు తాగునీరు, పెన్షన్లు, రేషన్ కార్డులు వంటి అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి నరసింహ తెలిపారు. అహోబిలంలోని చెంచు కాలనీ , కొత్త కొట్టాల కాలనీ , బండ్ల గడ్డ గూడెం కాలనీలలోని ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వేను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చెంచు ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. వారి సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శుల నరసింహ వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, సచివాలయ శాఖ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# ఉత్తరాఖండ్ లో ఘోర ప్రమాదం..

ఉత్తరాఖండ్ లో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణి కులతో వెళుతున్న ఓ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. దీంతో 36 మంది ప్రయాణికులు అక్కడికక్కడే చనిపోయారు. ఘటనా స్థలంలో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. అల్మోరా జిల్లా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గర్వాల్ నుంచి కుమావూ వెళుతున్న బస్సు మార్చులా వద్ద అదుపు తప్పింది. రోడ్డు పక్కనే ఉన్న 200 అడుగుల లోయలో పడిపోయింది. దీంతో బస్సులోని 40 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. అందులో 20 మంది అక్కడికక్కడే చని పోయారు. స్థానికుల సమాచారంతో వేగంగా స్పందించిన అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రెస్క్యూ ఆపరేషన్ లో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. బాధితులను కాపాడేందుకు శ్రమిస్తున్నారు. గాయపడ్డ ప్రయాణికులను దగ్గర్లోని ఆసు పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. రు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానంటూ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ.. ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం అందజేస్తామని తెలిపారు. గాయపడ్డ వారికి రూ.లక్ష చొప్పున సాయం ప్రకటించారు. ఈ ప్రమాదంపై జ్యుడీషియల్ ఎంక్వైరీకి ఆదేశించినట్లు సీఎం ధామి తెలిపారు.

## ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్ కు భారీ గజమాలతో ఘనస్వాగతం



**అనంతపురం చీఫ్ బ్యూరో నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా ఇంచార్జి, మంత్రి రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్య ప్రసాద్ మొట్టమొదటి సారిగా ఇంచార్జి మంత్రి హెూదాలో శ్రీ సత్యసాయి జిల్లా పర్యటన విచ్చేసిన సందర్భంగా పెనుకొండలో భారీ గజమాలతో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుమాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ గోగిశెట్టి నరసింహ రావు ,నియోజకవర్గ కూటమి నాయకులు స్వాగతం పలికారు అనంతరం ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మంత్రి సవిత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎమ్మెల్సీ తిప్ప స్వామి నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు తదితరులు ప్రత్యేక సమావేశంలో పాల్గొని నియోజకవర్గం తదితర అంశాలపై చర్చించారు



## రామాలయానికి దీప దూప నైవేద్యాలకు, అర్చకులకు జీతభత్యాలు ఇవ్వాలి

### - స్పందనలో అర్జీ ఇచ్చిన అర్చకులు
### - దేవాలయం నిర్మాణం 40 సంవత్సరాలు-:



**పాములపాడు నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** : నందికొట్కూరు నియోజకవర్గం లింగాల గ్రామంలో రామాలయం నిర్మించి (12-02-1984) 40 సంవత్సరాలు పూర్తవుతుంది. అయితే ఇంతవరకు ప్రభుత్వపరంగా దీప దీప నైవేద్యాలకు మరియు అర్చర్లకు ఎటువంటి పారదర్శకం బేగంతో ప్రభుత్వం స్పందించి ఆలయానికి దీప దీప నైవేద్యాలకు అర్చకులకు జీతభత్యాలు ఇవ్వాలని స్పందన కార్యక్రమంలో తాసిల్దార్ కు వచ్చి ఇవ్వడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థి ఎన్నిక



**పాములపాడు నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయిలోని పాఠశాల విద్యార్థుల మధ్య %ఝూరా+ఖీ% నిర్వహించిన క్రీడాపోటీలలో పాల్గొన్న స్థానిక పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పెరుమాళ్ళ మౌనిక అథ్లెటిక్స్ విభాగములో రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారు. రాష్ట్ర స్థాయిలో ఈనెల 6,7వ తేదీలలో జరిగే 4ఐ100మీటర్స్ రిలే పరుగు పందెంలో పాల్గొంటుంది. ఏలూరు జిల్లా కైకవరం లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తారు. ఈ సందర్భముగా మౌనిక ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు .గోపాల్ మరియు ఫిజికల్ డైరెక్టర్ %ఖ%. రాజశేఖర్ క్రీడాకారులను అభినందనలు తెలిపారు.అదేలాగున పాఠశాల ఉపాధ్యాయ బృదం స్వామిశేఖర్, శ్రీనివాసులు, సుబ్బానాయక్,సాయిరాం, రాంప్రసాద్,ఖాజా హుస్సేన్,శారదామనోరంజని, శివానాగలక్ష్మి,దామరేకుల రవి, విజయబాబు, రవీంద్రనాయుడు, రామమూర్తి, శంషుద్దీన్ విద్యార్థిని ఆశీర్వదిస్తూ రాష్ట్ర స్థాయిలో కూడా క్రీడల్లో చక్కని ప్రతిభ కనబరచి విజేతగా నిలవాలని ఆకాంక్షించారులి

## మహానంది క్షేత్రంలో నందికి వందనం కార్యక్రమం



**మహానంది నవంబర్ 4పల్లె వెలుగు న్యూస్** మహానంది క్షేత్రంలో నందికి వందనం పూజా కార్యక్రమాన్ని ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.మహానంది క్షేత్ర సన్నిధిలో నందీశ్వరుడు ఉద్భవించడం వల్ల మహానంది క్షేత్రంగా విరాజిల్లుతుందని నంద్యాలకు కూడా నంది పేరు సార్థకం అయ్యే విధంగా నంద్యాలగా నామకరణం చేయబడిందని అందువల్లనే జిల్లా ,రాష్ట్ర ,దేశ, ప్రపంచవ్యాప్తంగా నందీశ్వరుని యొక్క విశిష్టత వైభవాన్ని తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని కార్తీక సోమవారం రోజు ప్రారంభించామన్నారు.ప్రతి ఏడాది ప్రసిద్ధ ఆలయాలతో పాటు అన్ని ఆలయాల్లో రాష్ట్రవ్యాప్తంగా నందికి వందనం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ప్రచారకర్త శివశంకర్ రెడ్డి వేదపండితులు రవిశంకర్ అవధాని,ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,శరభయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా వేగవంతంగా పరిష్కరించండి

### ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్



**కడప, చీఫ్ బ్యూరో నవంబర్,4 పల్లె వెలుగు న్యూస్** జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్

తో పాటు డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ శ్రీనివాసులుహాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగాపరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలాఅర్జీలనుపరిష్కరించాలన్నారు.జమ్మలమడుగు మండలం మొరగుడి గ్రామానికి చెందిన టి. ధనలక్ష్మి తన కుమారుడికి వికాలంగ పెన్షన్ మంజూరు చేయాలని కొరకు అభ్యర్తించారు.బద్వేలు మండల కేంద్రానికి చెందిన జి. మస్తాన్ వలి తన ఆధీనంలో ఉన్న భూమికి సర్వే చేయాలని విన్నవించారు.కడప నగరం పాత రిమ్స్ లోని ఆదరణ ఆశ్రమంకు చెందిన ఎస్. అబ్దుల్ రజాక్ తనకు 76 సంవత్సరాలు ఉన్నవాని వృద్యప్య పింఛన్ మంజూరు కొరకు వినతిపత్రం సమర్పించారుకడప మండల కేంద్రం ఆజాద్ నగర్ కు చెందిన జి. ఖాసీం బీ తనకు గతంలో ప్రభుత్వం నుండి ఇంటి స్థలం మంజారు అయిందని , ఇల్లు నిర్మించి ఇవ్వాలని మనవి చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీ కెనాల్ "బి క్లాస్" కాల్వ మరియు "ఆర్ ఎన్ బి" రోడ్డు స్థలం ఆక్రమణ

### - 4 లక్షలకు ఓ వ్యాపారికి అమ్మకం
### - రహస్యంగా మంతనాలు జరుపుకొని అగ్రిమెంట్
### - ప్రభుత్వ స్థలాలు కనుమరుగై పోతున్నాయి. వాటిని కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే




**పాములపాడు నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** : మండల కేంద్రమైన పాములపాడు లో గతంలో ఉన్న ఆంధ్రా బ్యాంకు వద్ద గల కేసీ కెనాల్ "బి క్లాస్" కాలువ కలదు. అలాగే కేజీ రోడ్డు సంబంధించిన ఖాళీ స్థలం కలదు. గత 30 సంవత్సరాల క్రిందట బ్రతుకుతెరువు కోసం ఓ కుటుంబం గ్రామానికి వచ్చి ఆ స్థలంలో గుడిసె నిర్మించుకొని నివాసం కొనసాగించారు. నేడు ఆ స్థలం మాది అంటూ 4 లక్షల రూపాయలకు రహస్యంగా మంతనాలు జరుపుకొని అగ్రిమెంట్లు రాపించుకొని ఓ వ్యాపారికి అమ్ముకోవడం జరిగింది. ఇలా ప్రభుత్వ భూములను దళారులు అమ్ముకుంటూ పోతే ప్రభుత్వ భూములు కనుమరుగైపోతున్నాయంటూ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆ స్థలాన్ని అమ్మినటువంటి వ్యక్తిపై చట్టరీత్యా చర్య తీసుకొని ఆ స్థలాన్ని ప్రభుత్వ అధికారులు స్వాధీనపరచుకోవాలని గ్రామస్తులు తెలిపారు. లేనియెడల కలెక్టరు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవాల్సి ఉంటుందని వారు తెలిపారు.





## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.ఎస్ఐ తిరుపాల్

### విద్యార్థినీలకు బహుమతుల ప్రధానం



**నందికొట్కూరు నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తత కలిగి ఉండాలని, చదువు లో ఉన్నతంగా రాణించాలని బ్రాహ్మణ కొట్కూర్ ఎస్సై తిరుపాల్ విద్యార్థులకు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల సైబర్ నేరాల మోసలపై తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు . అందులో భాగంగానే విజేతలైన. ఫాతిమా బి ,శరణ్య ,మరియు ఎస్ సమ్రీన్ లకు ఎస్సై బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి తోటి వారికి కూడా అవగాహన కల్పించి వీటి పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన తెలియజేశారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని ఎస్సై తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు పి రఫీ అహ్మద్, డి ఈశ్వరయ్య, డి అల్లి హుస్సేన్, నౌమాన్ హుస్సేన్, ఉపాధ్యాయురాలులు నాగ సుశీల, శివమ్మ, ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో లిటిల్ ఏంజిల్స్ విద్యార్థుల ప్రతిభ



**పల్లె వెలుగు న్యూస్ వెలుగోడు :** కరాటే పోటీలలో లిటిల్ ఏంజిల్స్ విద్యార్థుల ప్రతిభా కనబరిచారని లిటిల్ ఏంజెల్స్ పాఠశాల కరస్పాండెంట్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా జీత్ కునే డు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల, స్వామి వివేకానంద ఆడిటోరియం నందు జిల్లా స్థాయి కరాటే పోటీలలో రాష్ట్రస్థాయి సెలక్షన్స్ జరిగాయని అన్నారు.

పాఠశాల విద్యార్థులు జె అశ్వక్ ఫుల్ హాక్ 40 కేజీల కేటగిరి నందు మొదటి స్థానం, వై నాగ జస్వంత్ రెడ్డి 85 కేజీల కేటగిరి నందు మొదటి స్థానం, ఎస్ ఇర్ఫాన్ 65 కేజీల కేటగిరి నందు మూడో స్థానం నిలిచారని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయికి ఎన్నుకోబడ్డారని అన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను, విజేతలగా నిలవడానికి కృషి చేసిన మాస్టర్ జైచంద్రను ప్రధానోపాధ్యాయురాలు అప్పియ ప్రశాంత ఉపాధ్యాయులు అభినందించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**పల్లె వెలుగు న్యూస్ వెలుగోడు :** వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు వెలుగోడు ఎస్ఐ విష్ణు నారాయణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ నందు మృతదేహం తేలాడుతున్నట్టు సమాచారం అందిందని అన్నారు. ఈ సమాచారం మేరకు ఎస్ఐ విష్ణు నారాయణ తన సిబ్బందితో కలిసి రిజర్వాయర్ వద్దకు చేరుకొని మత్సకారుల సహాయంతో శవాన్ని రిజర్వాయర్ ఒడ్డుకు తీసుకొచ్చారని అన్నారు. గుర్తు తెలియని మృతదేహం సుమారు 35 లేదా 40 సంవత్సరాలు ఉంటుందని అన్నారు. ఆకుపచ్చ బ్లూ కలర్ లైట్ గళ్ళ చొక్కా, జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడని అన్నారు. తల వెంట్రుకలు నల్లగా ఉన్నాయని అన్నారు. మృతదేహం వీపు మీద బొబ్బులు ఉన్నాయని తెలిపారు.

కేసు నమోదు చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించామన్నారు. మృతదేహం ఆచూకీ తెలిసినవారు వెలుగోడు పోలీస్ స్టేషన్ లేదా సెల్ నెంబర్. 91211 01183. సంప్రదించాలని కోరారు.

## 114 సార్లు రక్తం దానం చేసిన లింగాల రవికుమార్.



**బేతంచెర్ల నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల పట్టణానికి చెందిన లింగాల రవికుమార్ ఇప్పటివరకు 114 సార్లు రక్తదానం చేశారు. ఎందరికో రక్తదానం చేసి యువతకు స్ఫూర్తిగానిలిచారు.ప్రజా ప్రశంశలు పొందారు. రక్తదానం ప్రాణ దానం గా భావించిన రక్తదాత రవికుమార్ ఎన్నో ప్రశంశా పత్రములు అందుకొన్నారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల లైఫ్ రక్త సహాయ బృందం, బేతంచెర్ల లైఫ్ యువ నేత్ర సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి






**పాములపాడు నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** -వినియోగదారుల హక్కుల గురించి, వస్తు సేవల నష్టపరిహారం ఆయా కంపెనీల నుండి ఏ విధంగా పొందాలో ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అంతర్జాతీయ సమాజ సేవకుడు (సింగపూర్) %ఽ% తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజసేవకుడు(సింగపూర్) %ఽ% టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎలాంటి వస్తువుల కొనుగోళ్లు, లావాదేవీలు చేసినప్పుడు అయినా వినియోగదారులు బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కొన్న వస్తువులకు వారంటీ, గ్యారంటీ ద్వారా లబ్ధి పొందాలనుకునేవారు ఇన్వాయిస్, ఇతర బిల్లులను ఆయా షాపుల నుండి తీసుకోవాలన్నారు

## అర్జీలు అన్నింటికి పరిష్కారం చూపండి



**కొత్తపల్లి: నవంబర్ 04 పల్లె వెలుగు న్యూస్** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు ధరఖాస్తు చేసుకున్న ప్రతి అర్జీని పరిష్కరించాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు సోమవారం స్థానిక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యక్రమంలో ఆధార్కార్డులో పుట్టిన తేదీలు తప్పుగా ఉండడంతో బర్త్ సర్టిఫికెట్లు కావాలంటూ 21 మంది ధరఖాస్తు చేసుకున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. అందులో ఎమ్మెల్యే జయసూర్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన భూమస్యలు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖకు సంబందించి 51 అర్జీలు వచ్చాయని, వాటిని త్వరలో పరిష్కరించేందకు ప్రతి అధికారి పనిచేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలో నిర్వహించిన భూ రీసర్వే గ్రామసభలలో వచ్చిన రైతుల ధరఖాస్తులను ఈనెల చివరిలోగా పరిష్కరించేందకు ప్రతి విఆర్వో పనిచేయాలని సూచించారు. అలా చేయని వారిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



## మహానంది క్షేత్రంలో పోలీసుల నిఘా



**మహానంది నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** మహానంది క్షేత్రంలో పోలీసుల నిఘా ముమ్మరం చేశారు.కార్తిక సోమవారం సందర్భంగా మహానంది క్షేత్రంలో ఎస్సై రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిఘాను ఏర్పాటు చేశారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు రక్షణ,దొంగతనాలు,అసాంఘిక కార్యకలాపాలతో పాటు క్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎ.స్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు.కార్తీకమాసం పూర్తి అయ్యేవరకు క్షేత్రంలో ప్రత్యేక పోలీసు బందోబస్తుతో పాటు నిఘా కొనసాగుతుంది అన్నారు.ఏఎస్ఐ రామకృష్ణుడు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తల్లికి చెల్లికి న్యాయం చేయలేని జగన్ ప్రజలకు ఏమి మేలు చేస్తారు.

**శవ రాజకీయాలు మానుకోవాలి.**

**బాలిక వాసంతి కుటుంబాన్ని ఆదుకోవడం స్వాగతిస్తున్నామ్.**

**దయ్యాలు వేదాలు వల్లించినట్లు వైసీపీ నాయకుల ఆరోపణలు.**

**ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు తగదు.**

**మహిళల భద్రత , వారి సంక్షేమం చంద్రబాబు కె సాధ్యం.**

**జిల్లా వైసీపీ నాయకులపై ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఫైర్.**



**నందికొట్కూర్ నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** గత ఆదివారం పగిద్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో జిల్లా వైసీపీ నాయకులు ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు బాలిక వాసంతి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి, 10 లక్షల చెక్కు అందజేత కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంపై చేసిన ఆరోపణలపై సోమవారం ఎమ్మెల్యే గిత్త జయసూర్య పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు , ప్రజాసంక్షేమం అభివృద్ధి , మహిళల భద్రత పట్ల చిత్తశుద్ధితో అంకితభావంతో ముందుకెళ్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, తమ అధినేత సీఎం చంద్రబాబు నాయుడు పాలన హర్షించదగినదని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, రాష్ట్రంలో అల్లరి మూకల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ ప్రజల భద్రత అందులో మరి ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ముచ్చు మర్రి గ్రామములో మైనర్ బాలిక వాసంతికి జరిగిన అన్యాయాన్ని ప్రతి ఒక్కరూ ఖండించి వారిని ఆదుకున్న పరిస్థితి ఉందన్నారు. వాసంతి కుటుంబాన్ని 10 లక్షలతో ప్రభుత్వం ఆదుకోవడమే కాకుండా అందుకు కారకులు అయిన వారిని శిక్షించడం జరిగిందని, ఇంకా విచారణలో ఉందని, వాసంతి జడ కోసం ప్రభుత్వం ఎన్నో ఏ ప్రయాసలతో శ్రమించిందన్న విషయాన్ని రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. మహిళలపై చిన్నారులపై జరుగుతున్న దురాగతలు, గత ప్రభుత్వంలో వైసీపీ ఎమ్మెల్సీ తన అనుచరిని చంపి డోర్ డెలివరీ చేసిన , మహిళల అత్యాచారులు జరిగిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన పార్టీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని అలాంటి నాయకుని నాయకత్వంలో నాయకులా మా కూటమి నిబద్ధత పాలనపై ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముందుగా వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి తల్లికి చెల్లికి చేస్తున్న అన్యాయాన్ని ఆ పార్టీ నేతలు ప్రశ్నించాలని ఆయన హితవు పలికారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం కూడా రాజకీయాలు చేస్తూ సిగ్గు శరం లేకుండా ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం తగదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, చిన్న రాజు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్, క్లస్టర్ ఇంచార్జ్ ముర్తుజవాలి, టిడిపి నాయకులు వేణు గోపాల్, గుంద్రెడ్డి మోహన్ రెడ్డి, పలుచాని మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ఆర్ట్ శ్రీను, కళాకర్, బ్యాండ్ వెంకటేశ్వర్లు,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి, మహిళ నాయకురాలు డాక్టర్ మీనాక్షి, డాక్టర్ వనజ,తెలుగు యువత నాయకులు ప్రభు కుమార్, కాటేపోగు నాగ సురేష్, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ రగడ, చిన్న వంశీ, అశోక్ కుమార్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేణుక టెక్స్టైల్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయ సూర్య.

**నందికొట్కూరు నవంబర్ 4 పల్లె వెలుగు న్యూస్** నందికొట్కూరు పట్టణంలో దివ్యాంగులకు కేటాయించిన మున్సిపాలిటీ షాపులో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేణుకా టెక్స్టైల్ షాపును సోమవారం ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గం నాయకులు అధ్యక్షులు నాగన్న, ఉపాధ్యక్షులు బిడుగు శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్,ఘనంగా స్వాగతం పలికి శాలువులతో ఘనంగా సన్మానించారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలని వారిని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని, నూతనంగా ఏర్పాటు చేసిన రేణుక టెక్స్టైల్స్ దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే వారిని అభినందించారు . ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మరియు కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి మూర్తు జవాలి, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి మరియు దివ్యాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు



శేసమ్మ, షేక్షావలి , ఖాసీం పాల్గొన్నారు.

# ఇది ప్రజల ప్రభుత్వం

**యురేనియం తవ్వకాలకు సంబంధించి ప్రజలు ఆందోళన చెందవద్దు**

**ప్రజలకు నష్టం కలిగే పని ఒకటి కూడా చేయం**

**జలవనరుల శాఖకు పూర్వ వైభవం తీసుకువస్తాం**

**సంవత్సర కాలంలో హంద్రీ నీవా ద్వారా 1800 క్యూ సెక్కుల నుండి 3 వేల 850 క్యూ సెక్కుల నీటిని పెంచే దిశగా చర్యలు చేపడుతున్నాం**

**ఉచిత ఇసుక విధానాన్ని మరింత సమర్ధవంతంగా అమలు చేయండి**

**ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టండి**

**జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు**





**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......**ఇది ప్రజల ప్రభుత్వం అని,

యురేనియం తవ్వకాలకు సంబంధించి ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రజలకు నష్టం కలిగే పని ఒకటి కూడా చేయం అని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు..

సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి వర్యుల ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం జరిగింది.. వ్యవసాయం ఉద్యానం నీతిపారుదల తాగునీరు ఇసుక వైద్యం ఆరోగ్యం తదితర అంశాలపై మంత్రి అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకపుడు రాయలసీమ అంటే రత్నాల సీమగా పేరు ఉండేదన్నారు.. మంచితనానికి, నీతి, నిజాయితీగా ఉన్నటువంటి రాయలసీమ ముఖ ద్వారం అయిన కర్నూలు జిల్లాకు ఇన్చార్జి మంత్రి గా రావడం ఆనందంగా ఉందన్నారు..

ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంపు చేశారన్నారు.. పెన్షన్ పెంపులో ఇచ్చిన మాట ప్రకారం భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులకు, వితంతువులకు 4 వేల రూపాయల పెన్షన్ ఇస్తున్నారన్నారు... దివ్యాంగులకు 6 వేల రూపాయలు, బెడ్ కి పరిమితమైన వారికి 15 వేల రూపాయలను ఇస్తున్నారన్నారు.. 16 వేల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు డీఎస్సీ నోటిఫికేషన్ ను విడుదల చేయడం జరిగిందన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇరువురు రాష్ట్రానికి ఎన్నో ఇబ్బందులు, సమస్యలు, కష్టాలు ఉన్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారన్నారు... గత పాలనకు భిన్నంగా ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే 200 అన్న క్యాంటీన్ లను ప్రారంభించి పేదవాడి కడుపు నింపుతున్నామన్నారు..ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు...దీపావళి కానుకకు పేద మహిళలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామన్నారు..

రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిని నిర్మించుకుంటునామన్నారు... పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఐతే భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కరువు రహిత రాష్ట్రంగా అవుతుందన్నారు.. 2014-19 సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు 72 శాతం పూర్తి చేస్తే 2019-2024 లో 20, 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లాయన్నారు.. 18 నెలలు కష్టపడి నిర్మించిన డయా ఫ్రం వాల్ ను కూడా విధ్వంసం అయిందని, మరల ఇప్పుడు 1000 కోట్ల రూపాయలతో దయఫ్రం వాల్ ను నిర్మించుకుంటున్నామన్నారు.

గత 5 ఏళ్ల పాలనలో పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం వదిలి వెళ్ళారన్నారు.. యువతకు ఉపాధి కల్పించే విధంగా మరల ఇప్పుడు పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొని రావడం జరుగుతోందన్నారు..

పొలిటికల్ గవర్నెన్స్ అనేది ఈ ప్రభుత్వం యొక్క విధానమని, అధికారులందరూ ప్రజాప్రతినిధులతో కో ఆర్డినేట్ చేసుకొని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకొని వెళ్లాలన్నారు... రాయలసీమ కు ముఖద్వారంగా ఉన్న కర్నూలు జిల్లా ఇంకా వెనుకబడి ఉందన్నారు.. కర్నూలు జిల్లాల్లో 8 లక్షల ఎకరాలు ఉండగా అందులో 20 శాతం ఆయకట్టు కు సాగునీరు అందని పరిస్థితి ఉందన్నారు.. రిజర్వాయర్ లను ఏ విధంగా పూర్తి చేయాలి, కర్నూలు జిల్లాకు సాగు, త్రాగు నీరు అందించాలనే ఆలోచన చేస్తున్నామన్నారు..

వ్యవసాయ పరంగా ఉల్లి, టొమాటో లాంటి పంట ఉత్పత్తులు ఎక్కువ పండించే జిల్లా అన్నారు.. కర్నూలు మార్కెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉల్లి తలమానికంగా ఉన్నటువంటి మార్కెట్ అని అటువంటి ఉల్లి రైతులు నష్ట పోకుండా, వినియోగదారులకు భారం కాకుండా, దళారుల పాలు అవ్వకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు..

గత 5 ఏళ్ల లో డ్రగ్, గంజాయి ఎక్కువ పెరిగిపోయాయన, అటువంటి వాటి మీద కూడా ఉక్కుపాదం మోపుతున్నామన్నారు...

2022లో గత ప్రభుత్వం యురేనియం తవ్వకాలకు సంబంధించి సర్వేకి అనుమతి ఇచ్చిందని మంత్రి తెలిపారు. తాము ప్రజల ఆమోదం లేకుండా ఏ పనీ చేయమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే తమకు ముఖ్యమని ప్రజలకు నష్టం జరిగే పని ఒకటి కూడా చేయమని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో లాగా ఈ ప్రభుత్వంలో వేధింపులు అక్రమ అరెస్టులు ఉండవని, ప్రజల సంక్షేమం కోసమే తాము పని చేస్తామని మంత్రి పేర్కొన్నారు.. జలవనరుల శాఖకు పూర్వ వైభవం తీసుకువస్తామని, రాయలసీమ ప్రాంతానికి ప్రాధాన్యత ఇస్తూ వచ్చే సంవత్సర కాలంలో హంద్రీ నీవా మీద 2800 కోట్లు ఖర్చు పెట్టి హంద్రీ నీవా ద్వారా ప్రస్తుతం వస్తున్న 1800 క్యూ సెక్కుల నీటి నుండి 3 వేల 850 క్యూ సెక్కులకు నీరు వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు..హంద్రీ నీవా మెయిన్ కెనాల్ లో నీరు ఎప్పుడైతే రెట్టింపు వస్తుందో, హంద్రీ నీవా మీద ఆధారపడినటి వంటి కర్నూలు, అనంతపురం, సత్య సాయి, హిందూపురం, చిత్తూరు జిల్లాలకు కూడా ఉపయోగం ఉంటుందన్నారు..... 2014-19 లో తమ ప్రభుత్వ పాలనలో రూ.7 లక్షల కోట్ల బడ్జెట్ ఉంటే రూ. 72 వేల కోట్ల బడ్జెట్ ను ఇరిగేషన్ శాఖకు కేటాయించడం జరిగిందన్నారు.. 2019-24 ప్రభుత్వ పాలనలో 12 లక్షల కోట్ల బడ్జెట్ ఉంటే ఇరిగేషన్ శాఖకు 32 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించడం జరిగిందని, అందులోనూ వారు ఖర్చు పెట్టింది కేవలం 19 వేల కోట్ల రూపాయలే అని మంత్రి పేర్కొన్నారు.. గత ప్రభుత్వం లో జలవనరుల శాఖను నిర్వీర్యం అయిందన్నారు..ఈ ప్రభుత్వంలో జలవనరుల శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు....ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు హంద్రీ నీవా కి సంబంధించి మల్యాల దగ్గర నుండి ఎండింగ్ వరకు 700 కిలోమీటర్లు 2 రోజులలో పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు.. హంద్రీ నీవా మోటర్లకు ఒక రూపాయి కూడా ఖర్చు చేయకుండా, ఉన్న మోటర్లను కూడా వినియోగించుకోలేక పోయారన్నారు.. వేదవతి, గుండ్రేవుల, సుంకేసుల, ఆర్ డి ఎస్, పందికోన, అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ తదితర ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో ఒకటి తర్వాత ఒకటి చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.. అలగనూరు బ్యాలెన్స్ రిజర్వాయర్ 300 మీటర్ల బండ్ కుంగిపోతే గత ప్రభుత్వం కనీస మరమ్మతులు చేయించలేదని మంత్రి విమర్శించారు.

ఉచిత ఇసుక విధానాన్ని కి సంబంధించి ఎన్ని రీచులకు అనుమతులు పెట్టారు?? అవి ఏ స్టేజ్ లో ఉన్నాయి ?? అవి ఎప్పుడు ఆపరేషన్ లోకి వస్తాయని మంత్రి గనుల శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు.. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి ఉచిత ఇసుక విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.. ఉచిత ఇసుక ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.. ఒకవేళ ఆన్లైన్ లో బుక్ చేసుకునే సమయంలో సాంకేతిక సమస్యలు తలెత్తిన యెడల ఆఫ్లైన్ బుకింగ్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు ..ప్రజలు ఎవరైనా సెక్రెటరీ సంతకంతో సొంత పనుల కోసం ఎడ్ల బండ్ల మీద ట్రాక్టర్ల మీద ఇసుకను తీసుకొని వెళ్తే పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఆపకూడదన్నారు. అలా ఆపితే అధికారుల మీద చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.. అలా కాకుండా అక్రమంగా ఇసుక ఎవరైనా తరలిస్తే పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఎస్పీ ని ఆదేశించారు.. అలాగే డీసిల్టేషన్ పాయింట్ అని కూడా పెంచాలని మంత్రి అధికారులకు సూచించారు.

హౌసింగ్ కి సంబంధించి 2014 -16 లో ఇళ్లు నిర్మించుకున్న వారి వివరాల నివేదికను రూపొందించాలన్నారు.. 2016-19 సంవత్సరంలో ప్రభుత్వంలో ఇళ్ళు నిర్మించుకున్న వారికి పెండింగ్ లో ఉండే బిల్లుల మంజూరుకు, అలాగే ఒక రూపాయితో ఇల్లు కట్టిన వారి వివరాలను చూసి వారికి బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం పై మంత్రి అధికారులతో సమీక్షించారు.. గత ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా, ఇళ్లను తాకట్టు పెట్టి ఐదు వేల కోట్లు తీసుకొని నిధులను డైవర్ట్ చేశారని మంత్రి విమర్శించారు..

ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను వచ్చే సమావేశం నాటికి పరిష్కరించాలని, కరించక లేకపోతే అందుకు తగిన కారణం తెలపాలని మంత్రి పేర్కొన్నారు.. అధికారులు కష్టపడి పని చేయాలని, పనితీరు మార్చుకోవాలని మంత్రి సూచించారు.రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ మాట్లాడుతూ పశుసంవర్ధక, మార్కెటింగ్, వ్యవసాయం తదితర శాఖలకు సంబంధించిన పథకాల గురించి సోషల్ మీడియాలో, సిటి కేబుల్ ఛానల్ ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..